DATE: 20-08-2022 RNI NO : TELTEL/2021/81092

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

సంపుటి(Volume) : 3
సంచిక(Issue) : 122
పేజీలు - 08
వెల: రూ 5/-

prajamantalu.com

శనివారం 20 ఆగస్టు, 2022

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



దేశాన్ని నిర్మించే పనిలో ఉన్నాం
ఇది ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినంత ఈజీ కాదు 5లో



అమెరికా వీసాల కోసం మళ్లీ కష్టాలు
స్లాట్ ఓపెనింగ్స్ లేక అవస్థలు 5లో

## నేడు మునుగోడులో సీఎం కేసీఆర్ సభ

- భారీగా ఏర్పాట్లు చేసిన టీఆర్ఎస్ నేతలు
- ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న మంత్రి జగదీశ్ రెడ్డి
- భారీగా జనం తరలించేలా ప్రత్యేక ఏర్పాట్లు



నల్లగొండ,ఆగస్ట్19: మునుగోడు ప్రజాదీవెన సభ ద్వారా సిఎం కెసిఆర్ ఎన్నికల శంఖారావం పూరించనున్నారు. మునుగోడులో గెలవాల్సిన ఆవశ్యకతను వివరిస్తారు.అలాగే నల్లగొండ జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలతో పాటు బిజెపి,కాంగ్రెస్‌లను ఎండగట్టేలా కెసిఆర్ ప్రసంగం ఉండబోతున్నది. ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరుకానున్న సభకు ముమ్మరంగా ఏర్పాట్లు చేశారు. శనివారం మధ్యాహ్నం 2 గంటలకు సభ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఏర్పాట్లన్నీ పూర్తి చేసారు. మునుగోడులోని చౌటుప్పల్ రోడ్డులో బహిరంగ సభ కోసం విస్తృతంగా ఏర్పాట్లు చేసారు. నాలుగు రోజులుగా మంత్రి జగదీశ్‌రెడ్డి స్వయంగా సభ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. టీఎస్ఐఐసీ చైర్మన్ మిగతా 2లో..

## నేడు మునుగోడుకు పీసీసీ చీఫ్ రేవంత్

- ఐదు మండలాల్లో పాదయాత్రకు ప్లాన్
- 175 గ్రామాల్లో కాంగ్రెస్ నేతల యాత్రలు
- ఊరూరా రాజీవ్ జయంతి ఉత్సవాల నిర్వహణ
- కేసీఆర్ సభరోజే బలిమి చాటాలని కాంగ్రెస్ నిర్ణయం




నల్లగొండ,ఆగస్ట్19: కరోనా నుంచి కోలుకున్న పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి మునుగోడుపై దృష్టి పెట్టారు. అక్కడ ప్రచారరంగంలోకి దూసుకుని పోయేందుకు ప్లాన్ రెడే చేస్తున్నారు. ఇందులో భాగంగా మునుగోడులో శనివారం రేవంత్‌రెడ్డి పాదయాత్ర చేపట్టనున్నారు. ఒకే రోజు ఐదు మండలాల్లో పాదయాత్ర కు మిగతా 2లో..



# మునుగోడులో సభల సందడి

- ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పార్టీలు
- నేడు సిఎం సభతో పాటు కాంగ్రెస్ యాత్రలు
- రేపు అమిత్ షా బహిరంగ సభకు సన్నాహాలు

### రాజగోపాల్‌కు సవాల్‌గా మారిన మునుగోడు

- చండూరు సభతో సత్తాచాటేలా ప్లాన్
- 21న అమిత్ షా సమక్షంలో అధికారికంగా బీజేపీలోకి
- మునుగోడులో ఐదుసార్లు సీపీఐ విజయం
- లెఫ్ట్ మద్దతుకోసం టిఆర్ఎస్, కాంగ్రెస్ యత్నం

నల్లగొండ,ఆగస్ట్19: మునుగోడు ఉప ఎన్నిక తేదీ ఖరారుకాకున్నా బహిరంగ సభల సందడి ఊపందుకుంది. ప్రధాన పార్టీల నేతలు ఇప్పటికే నియోజకవర్గమంతా చుట్టి వస్తున్నారు. సాధారణ ఎన్నికలకు ముందు వస్తున్న మునుగోడు ఉప ఎన్నికను ప్రధాన పార్టీలు సెమీఫైనల్‌గా భావిస్తున్నాయి. ఎన్నిక నోటిఫికేషన్ వెలువడిన తర్వాతే సందడి చేయాలని అధికార టీఆర్ఎస్ తొలుత నిర్ణయించినా, ఆ తర్వాత పునరాలోచనలో పడింది. బీజేపీ వ్యూహాలకు చెక్‌పెట్టే క్రమంలో ఈనెల 21న మిగతా 2లో..

## ఏనిమిదేండ్లలో తెలంగాణ అద్భుతమైన ప్రగతి

- మూడు అంశాలతో ముందుకు వెళుతున్నాం
- ప్రపంచం భారత్‌వైపు చూస్తుంటే..
- అంతా తెలంగాణవైపు చూస్తున్నారు
- డిప్లొమాటిక్ ఔట్‌రిచ్ కార్యక్రమంలో మంత్రి కేటీఆర్



హైదరాబాద్,ఆగస్ట్19: ఏనిమిదేండ్లలో తెలంగాణ అద్భుతమైన ప్రగతిని సాధించిందని మంత్రి కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో తలసరి ఆదాయం రెట్టింపు అయిందని చెప్పారు. 2014లో తెలంగాణ జీఎస్‌డీపీ రూ.5.6 లక్షల కోట్లుగా ఉండేదని, 2022 నాటికి అది రూ.11.55 లక్షల కోట్లకు చేరిందన్నారు. ప్రధానితో జరిగిన సమావేశంలో ఇదేవిషయం చెప్పానని వెల్లడించారు. హైదరాబాద్ రాయదుర్గం నాలెడ్జ్ సిటీలో ఉన్న టీ-హబ్‌లో జరిగిన డిప్లొమాటిక్ ఔట్‌రిచ్ కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం 'త్రీఐ' మంత్రతో శరవేగంగా అభివృద్ధి చెందుతున్నదని మంత్రి కేటీఆర్ అన్నారు. దేశంలో యంగెస్ట్ రాష్ట్రమైన తెలంగాణ.. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నదని చెప్పారు. ఇవాళ తెలంగాణ మిగతా 2లో..

## రేపిస్టులకు క్షమాభిక్ష పెట్టడం అన్యాయం

జస్టిస్ ఎన్‌వి రమణకు కవిత లేఖ

హైదరాబాద్,అగస్టు19: బిల్కిస్ బానో అత్యాచార కేసులో 11 మంది దోషులను గుజరాత్ ప్రభుత్వం విడుదల చేసిన వ్యవహారంలో జోక్యం చేసుకోవాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణకు టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మిగతా 5లో..

## హైదరాబాద్‌లోని పలుప్రాంతాల్లో భారీ వర్షం

జిల్లాల్లోనూ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ

హైదరాబాద్,అగస్టు19:హైదరాబాద్ లోని పలుప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్, అమీర్‌పేట్, మిగతా 5లో..

## కేసీఆర్ కబంధ హస్తాల్లో తెలంగాణ బందీ

- అమిత్‌షా సభతో తెలంగాణలో మార్పులు
- ఉపఎన్నికతో నిధులు కేటాయిస్తున్నారు
- ఏర్పాట్ల పరిశీలన సందర్భగా రాజగోపాల్ రెడ్డి, వివేక్

నల్లగొండ,అగస్టు19: మునుగోడు ఉప ఎన్నిక తర్వాత సీఎం కేసీఆర్ గ్రాఫ్ మరింతగా దిగజారుతుందని బీజేపీ నేత వివేక్ వెంకటస్వామి అన్నారు. మునుగోడులో అమిత్ షా సభ తర్వాత మార్పు వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఏర్పాట్ల పరిశీలన సందర్భంగా మిగతా 2లో..

## మనీష్ సిసోడియా ఇంట్లో సిబిఐ దాడులు

- లిక్కర్ పాలసీలో మార్పుల ద్వారా అవినీతిపై ఆరా
- పూర్తిగా సహకరిస్తామన్న సీఎం కేజ్రీవాల్



న్యూఢిల్లీ,ఆగస్ట్19: ఢిల్లీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా ఇంట్లో సిబిఐ దాడులు కొనసాగు తున్నాయి. రాష్ట్ర ఎక్సైజ్ పాలసీ అవకతవకలు జరిగాయన్న ఆరోపణలో సిబిఐ సోదాలు చేస్తోంది. సిసోడియా ఇంటితో పాటు ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో 20కి పైగా ప్రదేశాల్లో శుక్రవారం ఉదయం నుంచి సోదాలు నిర్వహిస్తున్నారు. సిసోడియా ఇంటిపై సిబిఐ దాడులను ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్ ఖండించారు. ఈ దాడులను రాజకీయ కుట్రగా అభివర్ణించారు. సిసోడియాకు పూర్తి మద్దతు తెలిపిన కేజీవ్రాల్ సిబిఐ అధికారులు సహకరిస్తామని పేర్కొన్నారు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ మిగతా 2లో..



## నిజం చెప్పడం కష్టంగా మారింది

- జీవితాన్ని ఎలా గడపాలో నేర్పిన గాంధీ
- అహింసతో యుద్ధాన్ని చేసిన మహాత్ముడు
- సత్యశోధన పుస్తకావిష్కరణలో జస్టిస్ రమణ


అమరావతి,అగస్టు19: నిజాయతీగా జీవితాన్ని ఎలా గడపాలో గాంధీజీ నేర్పారని, చెడును ప్రేమతో ఎదుర్కోవడం ఎంతో సాహసోపేతమని సీజేఐ జస్టిస్ ఎన్.వి.రమణ తెలిపారు. మిగతా 2లో..

## తెలంగాణ విద్యుత్ పథకంపై కేంద్రం కుట్రలు

- 24 గంటల కరెంట్ ఇవ్వకుండా దుర్మార్గాలు
- తెలంగాణకుమంచిపేరు రావడంతో తట్టుకోలేని కేంద్రం
- విద్యుత్కొనుగోళ్లపై ఆంక్షలు విధించడం దారుణం
- విద్యుత్ కోతలు విధించాల్సి వస్తే కేంద్రానిదే బాధ్యత
- డిస్కమ్‌లపై కర్ర పెత్తనం చేయడం హేయమైన చర్య
- మీడియా సమావేశంలో మండిపడ్డ మంత్రి జగదీశ్ రెడ్డి
- నోటీసు ఇవ్వకుండా పవర్ పర్చేజిలపై ఆంక్షలా
- బకాయిలు కట్టినా ఎందుకిలా చేస్తారు
- రాష్ట్రాలపై కేంద్రం నిషేధం విధింపు సరికాదన్న సీఎండీ

నల్లగొండ,అగస్టు19: రాష్ట్రంపై కేంద్రం చర్యలు దుర్మార్గంగా ఉన్నాయని విద్యుత్ శాఖామంత్రి జగదీష్‌రెడ్డి ధ్వజమెత్తారు. విద్యుత్ సంస్థలపై కేంద్ర ప్రభుత్వం పెత్తనం ఏమిటని జగదీష్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. విద్యుత్ రంగం ఉమ్మడి జాబితాలోనిదని అయితే విద్యుత్ సంస్థలపై నిర్ణయం తీసుకునే అధికారం కేవలం రాష్ట్ర ప్రభుత్వంలోనిదేనని ఆయన మిగతా 5లో..

## ప్రజానాడి




## విద్యార్థి ఆత్మహత్యాయత్నం

- నారాయణ కాలేజీలో ఉద్రిక్తత
- విద్యార్థుల సర్టిఫికెట్లను ఆపొద్దు
- కాలేజీలకు ఇంటర్ బోర్డు హెచ్చరిక

హైదరాబాద్,అగస్టు19: నగరంలో అంబర్‌పేట్‌లోని నారాయణ జూనియర్ కాలేజీ వద్ద ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. ఓ విద్యార్థి కాలేజీ వద్ద ఆత్మహత్యాయత్నం చేశాడు. దీంతో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది. నారాయణ కాలేజీకి చెందిన నారాయణ స్వామి అనే విద్యార్థి.. కాలేజీ యాజమాన్యం తనకు టీసీ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని మనస్తాపానికి గురయ్యాడు. ఈ క్రమంలో విద్యార్థి తన ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యాయత్నం చేశాడు. వెంటనే అప్రమత్తమైన కాలేజీ సిబ్బంది మంటలను ఆర్పారు. ఈ ఘటనలో నారాయణ స్వామి తీవ్రంగా గాయపడ్డాడు. సిబ్బంది వెంటనే విద్యార్థిని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో ప్రిన్సిపాల్, మిగతా 2లో..

## మునుగోడు ముమ్మాటికీ రెఫరెండమే

- రేపటి ఎన్నికలకు ఇది సెమీఫైనల్
- సంచార జాతులను పట్టించుకోని కెసిఆర్
- పాదయాత్రలో మండిపడ్డ బండి సంజయ్



జనగామ,అగస్టు19: కేసీఆర్ కు ప్రజాస్వామ్యంపై గౌరవం ఉంటే ఇతర పార్టీల నుంచి టీఆర్ఎస్ లో చేర్చుకున్న వారితో రాజీనామా చేయించి ఎన్నికలకు రావాలంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ సవాల్ విసిరారు. మునుగోడు ఉప ఎన్నిక వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు రెఫరెండంగా భావిస్తున్నామన్నారు. మిగతా 2లో..

# నేడు మునుగోడులో సీఎం కేసీఆర్ సభ

మొదటిపేజీ తరువాయి..

గ్యాదరి బాలమల్లు నేతృత్వంలో పలు బృందాలు సభ ఏర్పాట్లల్లో నిమగ్నమయ్యాయి. సభాస్థలాన్ని సిద్ధం చేయడంతోపాటు వేదిక నిర్మాణ పనులు పూర్తి అయ్యాయి. ఇక సీఎం కేసీఆర్ సభకు రోడ్డు మార్గంలో రానున్నట్లు తెలిసింది. హైదరాబాద్ నుంచి బయల్దేరి చౌటుప్పల్, నారాయణపురం మీదుగా మునుగోడు చేరుకోనున్నట్లు సమాచారం. దీంతో సీఎం కేసీఆర్ కాన్వాయ్ నేరుగా వేదిక వద్దకు చేరుకునేలా ప్రత్యేక రూట్‌ను కూడా సిద్ధం చేస్తున్నారు. ఇక సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. సభకు విస్తృత ప్రచారం కల్పిస్తూ మండలాల వారీగా ఇన్‌చార్జిలు ఇప్పటికే క్షేత్రస్థాయి పర్యటనలతో బిజీగా ఉన్నారు. పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయడంతోపాటు సామాన్య జనం సభకు వచ్చేలా ఏర్పాట్లు చేసారు. సభకు హాజరయ్యే జనానికి కూడా మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లను కూడాఅందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా సభకు వచ్చే వాహనాలను సైతం ఎక్కడికక్కడే పార్క్ చేసే విధంగా పార్కింగ్ స్థలాలను సిద్ధం చేసారు. మొత్తం 100 ఎకరాల్లో పది చోట్ల మునుగోడుకు మూడు వైపులా పార్కింగ్ స్థలాలను ఎంపిక చేశారు. ఎటు వైపు నుంచి వచ్చే వాహనాలు ఆ వైపే నిలిపి అక్కడి నుంచి ప్రజలకు సభాస్థలికి చేరుకునేలా చర్యలు చేపట్టారు. మంత్రి జగదీశ్‌రెడ్డి మునుగోడులోనే ఉండి సభ ఏర్పాట్లను పర్యవేక్షించారు. సభాస్థలిలో ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, టీఎస్‌ఐఐసీ చైర్మన్ గ్యాదరి బాలమల్లు, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిలతో కలిసి జరుగుతున్న పనులను సమీక్షించారు. మునుగోడు అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని ఇక్కడి ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారని, ఉప ఎన్నికల్లో టీఆర్‌ఎస్‌దే విజయమని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ మూడో స్థానంతో సరిపెట్టుకోక తప్పదన్నారు. మునుగోడు ప్రజా దీవెన సభ ద్వారా బీజేపీ దుర్మార్గాలతోపాటు మోదీ సర్కార్ అసమర్ధ పాలనను ఎండగట్టడమే లక్ష్యమని మంత్రి జగదీశ్‌రెడ్డి వివరించారు. ప్రజా దీవెన సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చేందుకు సిద్ధమవుతున్నారని, అందుకు అనుగుణంగా సభా ఏర్పాట్లకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

# నేడు మునుగోడుకు పీసీసీ చీఫ్ రేవంత్

మొదటిపేజీ తరువాయి..

రేవంత్ ప్లాన్ చేశారు. అదే రోజున మునుగోడు నియోజకవర్గంలోని 175 గ్రామాల్లో కాంగ్రెస్ నేతల పాదయాత్రలు కూడా జరగనున్నాయి. ఈ నెల 21 నుంచి మండలాల వారీగా రేవంత్ పర్యటించ నున్నారు. మునుగోడులో ఈ నెల 20న సీఎం కేసీఆర్ సభ ఉండగా, అదే రోజు రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా 175 మంది కాంగ్రెస్ దిగ్గజాలు నియోజకవర్గానికి రానున్నారు. సీనియర్ నేతలు జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క,సీనియర్ నేతలు షబ్బీర్ అలీ వంటి నేతలు ఒక్కో గ్రామానికి ఒకరు చొప్పున చేరుకుని కార్యకర్తలతో కలిసి పాదయాత్ర నిర్వహించనున్నారు. ఈనెల 20న రాజీవ్‌గాంధీ జయంతిని సందర్భంగా మునుగోడు నియోజకవర్గంలోని 175 గ్రామాల్లో పార్టీల నేతలు కార్యక్రమాలు చేపట్టాలని కార్యచరణ రూపొందించామన్నారు. గ్రామంలో కనీసం 100 కుటుంబాలను కలిసేలా ప్రణాళిక రూపొందించామన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు స్థానికంగా సమావేశాలు నిర్వహిస్తు న్నట్టు తెలిపారు. త్వరలో ఉప ఎన్నిక జరగనున్న నల్గొండ జిల్లా మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రచార భేరిని మోగించేందుకు కాంగ్రెస్ పార్టీ సన్నాహాలు చేసింది. ఇందులో భాగంగా నియోజకవర్గంలోని గ్రామగ్రామానికి ఇంచార్జీలను నియమించింది. కాంగ్రెస్ ఇంచార్జీల ఆధ్వర్యంలో రేపు గ్రామగ్రామాన రాజీవ్ గాంధీ జయంతి ఉత్సవాలు జరుగుతాయని పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్కం ఠాగూర్ ప్రకటించారు. రాజీవ్ జయంతి సందర్భంగా




మోగించనున్న ప్రచార భేరి కార్యక్రమం కోసం మునుగోడు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మాజీ మంత్రుల స్థాయి నేతలు తరలివెళ్లనున్నారు. భారతరత్న రాజీవ్ గాంధి జయంతి వేడుకలను మునుగోడు నియోజకవర్గంలోని ఊరూరా నిర్వహించనున్నారు. సీఎం సభ రోజు ఇబ్బందే అని తొలుత అనుకున్నా, ఢీ అంటే ఢీ అనే రీతిలో ఉండాలంటే అదే రోజు కార్యక్రమం ఏర్పాటు చేసుకోవాలని, పార్టీ క్యాడర్ ఎంత మంది కలిసివస్తారో తెలిసిపోతుందని నాయకులు నిర్ణయించినట్లు తెలిసింది. పీసీసీ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించగా, జిల్లా అధ్యక్షుడు శంకర్‌నాయక్ పాల్గొని 20న కార్యక్రమం విజయవంతానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ మాణికం ఠాకూర్ పిలుపు నిచ్చారు.మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపునకు సర్వశక్తులు ఒడ్డాలని సూచించారు. మునుగోడు అసెంబ్లీకి ఉప ఎన్నికలపై స్పష్టత వచ్చిన వెంటనే పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ మాణిక్కం ఠాగూర్ రాష్ట్ర నేతలందరితో పలుమారు సమీక్షించిన విషయం తెలిసిందే. ఉప ఎన్నికకు పార్టీ కేడర్ ను సమాయాత్తం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. నేడు రాజీవ్ గాంధీ జయంతి నేపథ్యంలో పార్టీ శ్రేణుల్లో జోష్ నింపేలా కార్యక్రమాలు నిర్వహించేందుకు వ్యూహరచన చేశారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సైతం నేడు మునుగోడు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. మన మునుగోడు – మన కాంగ్రెస్..హస్తం గుర్తుకే మన ఓటు అనే నినాదంతో రూపొందించిన లోగోను పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఒక వైపు సోనియాగాంధీ, మరోవైపు రాహుల్ గాంధీ ఫోటోలతో రూపొందించిన లోగోను మునుగోడు నియోజకవర్గంలో ప్రతి ఇంటిపై ఉండేలా చూడాలని రేవంత్ పిలుపునిచ్చారు. ఒకవైపు సీఎం కేసీఆర్ భారీ బహిరంగ సభతో ప్రచారాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కూడా ఢీ అంటే ఢీ అనేలా మునుగోడు నియోజకవర్గంలో దూసుకెళ్లేందుకు వ్యూహరచన చేశారు. శనివారం మునుగోడు నియోజకవర్గంలో జరగనున్న బీజేపీ, టీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీల పోటాపోటీ కార్యక్రమాలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి.

# మునుగోడులో సభల సందడి

మొదటిపేజీ తరువాయి..

అమిత్‌షా సభ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు 20న బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించింది. మునుగోడులో ఈనెల 20న సీఎం కేసీఆర్, 21న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా బహిరంగ సభలు ఉన్నాయి. సీఎం సభ రోజే ప్రతీ గ్రామంలో ఒక కాంగ్రెస్ దిగ్గజంతో పాదయాత్ర నిర్వహించాలని పీసీసీ నిర్ణయంతో నియోజకవర్గంలో హడావిడి నెలకొంది. మరోవైపు ప్రజాప్రతినిధుల కొనుగోళ్లు, సభలకు జనాల తరలింపునకు పెద్ద సంఖ్యలో ఆర్థిక లావాదేవీలు జరుగుతుండడంతో మునుగోడు వేడి సర్వత్రా కనిపిస్తోంది. ఏ గ్రామంలో చూసినా ఖరీదైన కార్లు, నేతల హడావిడి, సభలు, సమావేశాలతో సందడి వాతావరణం నెలకొంది. మునుగోడును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న మంత్రి జగదీష్‌రెడ్డి ఎమ్మెల్యేలందరినీ నియోజకవర్గంలో మోహరించారు. ప్రతీ మండలానికి ఇద్దరు నేతలు గ్రామాలు పంచుకుని సమావేశాలు నిర్వహిస్తున్నారు. మరోవైపు మునుగోడులో సభాస్థలి ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. శనివారం జరిగే సీఎం కేసీఆర్ సభ రోజే భారీగా చేరికలు చూపాలని నిర్ణయించినా, సమాచారం లీక్ అవుతూ ఎదుటి పార్టీ నుంచి అడ్డంకులు ఎదురయ్యే అవకాశం ఉండడంతో అర్ధరాత్రి అనేది కూడా లేకుండా ఎక్కడ ఉంటే అక్కడ ఫిరాయింపుదారులకు పార్టీ కండువా కప్పుతున్నారు. చేరికలకు తెరలేపిన బీజేపీకాంగ్రెస్ ప్రజాప్రతినిధులందరితో టచ్‌లో ఉన్న మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను అమిత్‌షా సభ రోజు భారీగా చేర్చుకునేందుకు వ్యూహం సిద్ధం చేశారు. అధికార పార్టీలో అసమ్మతితో రగిలిపోతున్న నేతలను తన టచ్‌లో ఉంచుకున్నారు. పార్టీ అభ్యర్థిగా కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఖరారవుతారన్న సమాచారంతో అసంతృప్త నేతలు ఓ వైపు రాజగోపాల్‌రెడ్డి, మరోవైపు బీజేపీ నేతలకు టచ్‌లోకి వెళ్తున్నారు. ఆ వలసలను ఆపే క్రమంలో అధికార టీఆర్‌ఎస్ కేసులు, అరెస్టుల వ్యూహాన్ని తెరపైకి తెచ్చింది. దీంతో అప్రమత్తమైన అసంతృప్త నేతలు అమిత్‌షా సభ వరకు వేచి చూడకుండా కమలం కండువా కప్పుకుంటున్నారు. చండూరు మండలానికి చెందిన ఐదుగురు టీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు బుధవారం చేరికల కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ చేతుల మీదుగా కండువాలు కప్పుకున్నారు. వీరు పార్టీని వీడుతున్నారన్న సమాచారం మంత్రికి తెలియడంతో ఆపేందుకు ప్రయత్నాలు ప్రారంభం కావడంతో, ఆ ఐదుగుకు హుటాహుటిన కమలం గూటికి చేరిపోయారు. అమిత్‌షా సభ రోజు భారీగా చేరికలను చూపించి రాజగోపాల్‌రెడ్డి తన ఇమేజ్‌ను చాటుకునే ప్రయత్నంలో ఉన్నారు. మునుగోడులో ఈనెల 20న సీఎం కేసీఆర్ సభ ఉండగా, అదేరోజు రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా 175 మంది కాంగ్రెస్ దిగ్గజాలు నియోజకవర్గానికి రానున్నారు. సీనియర్ నేతలు జానారెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీఎల్పీ నేత భట్టివిక్రమార్క, షబ్బీర్‌అలీ వంటి నేతలు ఒక్కో గ్రామానికి ఒకరు చొప్పున చేరుకుని కార్యకర్తలతో కలిసి పాదయాత్ర నిర్వహించనున్నారు. మునుగోడు ఉప ఎన్నిక బీజేపీ అధిష్ఠానంతో పాటు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజకీయ జీవితానికి సవాల్‌గా మారడంతో అమిత్ షాసభను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని పనులకు శ్రీకారంచుట్టారు. 21న చండూరులో అమిత్ షా సభలో రాజగోపాల్‌రెడ్డి బీజేపీలో అధికారికంగా చేరుతున్నారు. ఇదే ఎన్నికల ప్రచార సభ కాబోతున్నది. ఈ క్రమంలో కీలకనేతలు ఈటల రాజేందర్, వివేక్, జితేందర్‌రెడ్డి కీలక బాధ్యతలు తీసుకోనున్నారు. రాజేందర్ అత్తగారి ఊరు మునుగోడు మండలం పలివెల. ఈగ్రామం కేంద్రంగానే తన కార్యకలాపాలు నిర్వహించేందుకు రాజేందర్ ఏర్పాట్లు చేసుకుంటున్నారు. నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి బాధ్యతను మాజీ ఎంపీ వివేక్‌కు అప్పగించాల్సిందిగా రాజగోపాల్‌రెడ్డి బీజేపీ రాష్ట్ర నేతలను కోరారు. ఎన్నికల నిర్వహణలో దిట్టగా పేరొందిన మహబూబ్‌నగర్ మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి త్వరలో మునుగోడులో మకాం వేయనున్నారు. ఈ ముగ్గురితోపాటు మరో ఇద్దరితో కీలక కమిటీని త్వరలో బీజేపీ ఖరారు చేయనున్నట్లు తెలిసింది. 2లక్షల మందితో ఈ నెల 21వ తేదీన చౌటుప్పల్‌లో భారీ సమావేశం నిర్వహించాలని రాజగోపాల్‌రెడ్డి తొలుత నిర్ణయించుకున్నారు. చౌటుప్పల్ కంటే మునుగోడులో సభ నిర్వహిస్తే ఎక్కువ ఉపయోగం ఉంటుందన్న ఆలోచనకు వచ్చి, మునుగోడు లోనే సభ ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారు. అంతకు ఒకరోజు ముందే సిఎం కెసిఆర్ శనివారం సభ నిర్వహించబోతున్నారు. అలాగే కాంగ్రెస్ గ్రామాల్లో ప్రచారానికి దిగబోతున్నది. చండూరులో బీజేపీ ఈ నెల 21న భారీ సభ ఏర్పాటు చేస్తుండగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా హాజరుకానున్నారు. అదే రోజు లేదా ముందు రోజు పెరిగిన వంటగ్యాస్ ధరలను నిరసిస్తూ ఖాళీ సిలిండర్లతో గ్రామగ్రామాన నిరసన వ్యక్తం చేసేలా కార్యక్రమం చేపట్టాలని కాంగ్రెస్ పెద్దలు నిర్ణయించారు. అదేవిధంగా ఓటర్లను ఆకర్షించేందు కు నియోజకవర్గంలో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పోడు భూముల సమస్య, కళాశాలల మంజూరు, నేత కార్మికుల ఆకలికేకలు, చర్లగూడెం నిర్వాసితులకు పరిహారం రాకపోవడం వంటి సమస్యలపై ఆందోళన నిర్వహించి జనంలోకి వెళ్లాలని పీసీసీ అధికార ప్రతినిధి పున్న కైలాష్ ప్రతిపాదించగా, సమావేశానికి హాజరైన సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ప్రతీ మండలానికి, మునిసిపాలిటీకి అన్ని సామాజికవర్గాలకు ప్రాతినిధ్యం కల్పించేలా ఐదు గురితో మండల కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మునుగోడు నియోజకవర్గం ఏర్పడిన నాటినుంచి 12సార్లు ఎన్నికలు జరగ్గా ఐదుసార్లు సీపీఐ అభ్యర్థులు విజయం సాధించారు. ఉప ఎన్నిక నేపథ్యంలో మునుగోడు నియోజకవర్గానికి చెందిన సీపీఎం కీలక నేతలతో ఈ నెల 10న ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం భేటీ అయ్యారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో టీఆర్‌ఎస్‌కు విజయావకాశాలున్నాయని సీపీఎం నేతలు అంచనా వేసినట్టు సమాచారం. నియోజకవర్గంలో సీపీఎంకు సుమారు 9వేల ఓట్లు, సీపీఐకి సుమారు 13వేల ఓట్లు ఉంటాయని ప్రాథమికంగా గుర్తించారు. సీపీఎంకు ఐదుగురు సర్పంచ్‌లు, ఏడుగురు ఎంపీటీసీలు, నలుగురు కౌన్సిలర్లు ఉండగా, సీపీఐకి 12 మంది వరకు సర్పంచ్‌లు, 15 మంది వరకు ఎంపీటీసీలు ఉన్నట్లు సమాచారం. సీపీఐ, సీపీఎం కలిసే ఈ ఎన్నికల్లో దిగాలనే సూత్రప్రాయంగా ఓ అభిప్రాయానికి వచ్చారు. సీపీఐ, సీపీఎం కలిసి పోటీచే యాలని, ఎన్నిక నాటికి ఈ పరిస్థితుల్లో మార్పు వచ్చి బీజేపీ బలం పుంజుకుంటే ఆ పార్టీని ఓడించే శక్తి దేనికి ఉంటుందో వాటికి మద్దతు తెలపాలని సీపీఎం నేతలు ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా, సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నెల్లికంటి సత్యం పోటీకి ఆసక్తిగా ఉన్నట్లు పార్టీ శ్రేణులు తెలిపాయి. సీపీఐ, సీపీఎం మద్దతు కోసం టీఆర్‌ఎస్ నుంచి హరీశ్‌రావు ఇప్పటికే ఒక ప్రతిపాదన చేయగా, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సైతం మద్దతివ్వాలని ఇరుపార్టీల నేతలను కోరారు.

## మునుగోడు ముమ్మాటికీ రెఫరెండమే



మొదటిపేజీ తరువాయి..

మునుగోడు ఉప ఎన్నిక అంటే సీఎం కేసీఆర్ భయపడుతున్నారని తెలిపారు. మునుగోడు ఉప ఉన్నిక బీజేపీ తెచ్చింది కాదని స్పష్టం చేశారు. టీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు కూడా ఉప ఎన్నికలు కోరుకుంటున్నారని తెలిపారు. ఈనెల 21 జరిగే బీజేపీ సభలో అమిత్ షా సమక్షంలో రాజగోపాల్ రెడ్డి బీజేపీలో చేరతారన్నారు. టీఆర్‌ఎస్ సభకు మించి బీజేపీ సభ నిర్వహిస్తామని బండి సంజయ్ పేర్కొన్నారు. బండి పాదయాత్ర జిల్లాలో కొనసాగింది. ఈ సందర్భంగా గాజులు అమ్ముకునే మహిళలతో ముచ్చటించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంచార జాతులకు కేసీఆర్ తీవ్ర అన్యాయం చేస్తుందని సంజయ్ అన్నాడు. ఎంబీసీ కార్పొరేషన్‌కు ఏటా రూ. 1,000 కోట్లు కేటాయిస్తానని కేవలం రూ. 67 కోట్లు ఇచ్చాడని మండిపడ్డారు. జనగామ జిల్లా చీటకోడూరులో సంచార జాతులతో బండి సంజయ్ రచ్చబండ నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ అధికారంలోకి వచ్చాక సంచార జాతులను ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. సంచార జాతులు తలుచుకుంటే రాజ్యం మారుతుందన్న బండి సంజయ్... సంచార జాతులన్నీ ఇంటింటికీ తిరిగి కేసీఆర్ సర్కార్ చేస్తున్న అన్యాయాన్ని వివరించాలని పిలుపునిచ్చారు. సంచార జాతుల బాధలు చూస్తే దు:ఖమొస్తుందని బండి సంజయ్ అన్నారు. ఏడాది కాలంగా తనది సంచార బతుకే అని చెప్పారు. సంచార జాతుల కష్టాలు ఎలా ఉంటాయో స్వయంగా చూస్తున్నానన్నాడు. బీసీల ద్రోహి కేసీఆర్ పాలనకు చరమ గీతం పాడతామన్నారు. కులవృత్తులను కేసీఆర్ నిర్వీర్యం చేశాడని మండిపడ్డారు. తెలంగాణకు ప్రధాని మోడీ రెండు లక్షల 40 వేల ఇళ్లు ఇస్తే..వాటిని కూడా కేసీఆర్ కట్టించడం లేదని చెప్పాడు.

# ఏనిమిదేండ్లలో తెలంగాణ అద్భుతమైన ప్రగతి

మొదటిపేజీ తరువాయి..

అన్నిరంగాల్లో ముందంజలో ఉందన్నారు. వ్యవసాయ రంగం, ఐటీ, పారిశ్రామిక రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. 20 లక్షల ఎకరాల్లో ఆయిల్ పాం సాగవుతున్నదని వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం నీటిపారుదల, సంక్షేమ పథకాలకు పెద్దఎత్తున నిధులు కేటాయిందన్నారు. ఫార్మస్యూటికల్ హబ్, బయోసైన్స్ హబ్‌గా ఉందని చెప్పారు. ఏరోస్పేస్ రంగంలో అద్భుతమైన ప్రగతి సాధించిందని తెలిపారు. అమెరికా అధ్యక్షుడు ఉపయోగించే హెలికాప్టర్ విడిభాగాలు ఇక్కడే తయారవుతాయని వెల్లడించారు. 15వందలకుపైగా మల్టీనేషన్ కంపెనీలు హైదరాబాద్ లో కొలువుదీరాయని మంత్రి కేటీఆర్ చెప్పారు. గూగుల్, అమెజాన్, మైక్రోసాఫ్ట్, మెటా లాంటి కంపెనీలు అమెరికా తర్వాత తమ సెకండ్ బ్రాంచిని హైదరాబాద్‌లో ప్రారంభించాయని వెల్లడించారు. ప్రపంచంలో భారత్ నంబర్ వన్‌లో ఉండాలంటే ఇన్నేవేషన్, ఇన్‌ఫ్రాస్టక్చర్, ఇన్‌క్లూజివ్‌నెస్ అనే




మూడు సూత్రాలు పాటించాలన్నారు. ప్రపంచ దేశాల్లో భారత్ నంబర్ వన్‌గా నిలవాలంటే ఇన్నోవేషన్, ఇన్‌ఫ్రాస్టక్చర్, ఇన్‌క్లూజివ్‌నెస్ అనే సూత్రాలు పాటించాలని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్ ఉద్ఘాటించారు. ఇప్పటికే భారత్ ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన దేశంగా నిలిచిందని అన్నారు. ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోంటే భారత్‌లోని రాష్ట్రాలన్ని తెలంగాణ వైపు చూస్తున్నాయని తెలిపారు. ఎనిమిదేళ్లలో తెలంగాణ గొప్ప ప్రగతిని సాధించి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మార్గదర్శకంగా నిలిచిందని చెప్పారు.
కేసీఆర్ పాలనలో తెలంగాణలో తలసరి ఆదాయం రెట్టింపు అయిందని చెప్పారు. ప్రపంచంలో భారత్ నంబర్ వన్‌లో ఉండాలంటే 3 సూత్రాలు పాటించాలన్నారు. కాళేశ్వరం నిర్మాణంతో వ్యవసాయంలో ప్రగతి సాధించాం. వ్యవసాయంలో 19 శాతానికిపైగా వృద్ధిరేటు ఉంది సాధించాం. మన పథకాలను ఇతర రాష్ట్రాలు అమలు చేస్తున్నాయి. వారంతా బయటకు విమర్శలు చేసినా.. వారి రాష్ట్రంలో ప్రవేశపెడుతున్న పథకాలను చూస్తేనే తెలుస్తోంది. అవి తెలంగాణ నుంచి స్ఫూర్తి తీసుకొని అమలు చేస్తున్న పథకాలు అని చెప్పుకొచ్చారు.

# మనీష్ సిసోడియా ఇంట్లో సిబిఐ దాడులు

మొదటిపేజీ తరువాయి..

కేసుకు సంబంధించి ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తర్వాత శుక్రవారం ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లోని 21 చోట్ల, ఉప



ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, ఐఏఎస్ అధికారి అరవ గోపీ కృష్ణ ప్రాంగణాల్లో సిబిఐ సోదాలు నిర్వహించింది. గతేడాది నవంబర్‌లో తీసుకొచ్చిన ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ రూపకల్పన, అమలులో అవకతవకలకు సంబంధించి సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఎఫ్ఐఆర్ నమోదు చేసిందని వారు తెలిపారు. ఢిల్లీ ఎల్-జి వికె సక్సేనా, కేజీవ్రాల్ ప్రభుత్వ ఎక్సైజ్ పాలసీ, 2021-22పై నిబంధనల ఉల్లంఘనలు, విధానపరమైన లోపాలపై సిబిఐ విచారణకు సిఫారసు చేశారు. ఢిల్లీ సీఎం అరవింద్ కేజీవ్రాల్ ట్వీట్ చేస్తూ.. సిబిఐకి స్వాగతం.. పూర్తి సహకారం అందిస్తాం. ఇంతకుముందు కూడా సోదాలు,దాడులు జరిగాయి, కానీ ఏమీ దొరకలేదు. ఇప్పుడు కూడా ఏమీ దొరకదని పేర్కొన్నారు. ఢిల్లీ ఎక్సైజ్ చట్టం ప్రాథమిక ఉల్లంఘనలను చూపుతూ జూలైలో దాఖలు చేసిన ఢిల్లీ చీఫ్ సెక్రటరీ నివేదికపై సిబిఐ విచారణకు సిఫార్సు చేసినట్లు వారు తెలిపారు.

# విద్యార్థి ఆత్మహత్యాయత్నం


మొదటిపేజీ తరువాయి..

మరో వ్యక్తికి కూడా గాయాలయ్యాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు జూనియర్ కాలేజీలకు ఇంటర్మీడియట్ బోర్డు కీలక ఆదేశాలు జారీ చేసింది. విద్యార్థుల సర్టిఫికెట్లు ఆపవద్దని కాలేజీలను ఇంటర్ బోర్డు ఆదేశించింది. నారాయణ కాలేజీ ఘటన నేపథ్యంలో ఇంటర్ బోర్డు ఈ ఆదేశాలను జారీ చేసింది.కోర్సు పూర్తయిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వాల్సిందేనని ఇంటర్ బోర్డు కార్యదర్శి ఉమర్ జలీల్ స్పష్టం చేశారు. ఏ కారణంతోనూ విద్యార్థుల సర్టిఫికెట్లు ఆపొద్దని చెప్పారు. సర్టిఫికెట్లు ఇవ్వకపోతే డీఐఈవో లేదా ఇంటర్ బోర్డుకు ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు సూచించారు. ప్రయివేటు కాలేజీలను తనిఖీలు చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న కాలేజీలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఉమర్ జలీల్ హెచ్చరించారు.

# నిజం చెప్పడం కష్టంగా మారింది

మొదటిపేజీ తరువాయి..

మహాత్మా గాంధీ జీవిత చరిత్ర సత్యశోధన పుస్తకావిష్కరణ కార్యక్రమానికి సీజేఐ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పుస్తకావిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ 'నిజాయతీగా జీవితాన్ని ఎలా గడపాలో గాంధీ నేర్పారు. చెడును ప్రేమతో ఎదుర్కోవడం ఎంతో సాహసోపేతం. ప్రపంచవ్యాప్తంగా అనేక ఉద్యమాలు, పోరాటాలు జరిగాయి. చాలావరకు హింసాపూరిత



వాతావరణంలోనే సాగాయి. అహింస అనే ఆయుధంతో గాంధీజీ పోరాడిన విషయం తెలిసిందే. సత్యశోధన పుస్తకం ద్వారా గాంధీని మరోసారి గుర్తు చేసుకుం టున్నాం. గాంధీ జీవన సందేశాన్ని అందుబాటులోకి తీసుకురావడం ప్రశంసనీయం అన్నారు. మహాత్మా గాంధీజీ రెండుసార్లు తిరుపతికి వచ్చినట్లు చరిత్ర చెబుతోంది. 1921లో మొదటిసారి, 1933లో రెండోసారి ఆయన తిరుపతికి వచ్చారు. తిరుపతి ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి నాకు ఆప్తమిత్రుడు, అపూర్వ సహోదరుడు. ఆయన్ను పార్టీలు సరిగా ఉపయోగించుకోలేదు. తెలుగు భాష, సంస్కృతి పట్ల ఆయనకు మక్కువ ఎక్కువ. చాలా ముక్కుసూటిగా వ్యవహరిస్తారు అని సీజేఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, తితిదే ఈవో ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.
గాంధీజీ జీవన సందేశాన్ని అందుబాటులోకి తీసుకురావడం సంతోషకరంగా ఉందని ఎన్వీ రమణ ఆనందాన్ని వ్యక్తం చేశారు. సత్యశోధన ప్రతి ఒక్కరూ చదవాల్సిన పుస్తకమని అన్నారు. ఈ సందర్భంగా మహాత్మ గాంధీ సేవలను కొనియాడారు. అహింస అనే ఆయుధంతో గాంధీజీ పోరాటం చేసారని.. నిజాయతీగా జీవితాన్ని ఎలా గడపాలో నేర్పించిన వ్యక్తం గాంధీజీ అని అన్నారు. ఇదిలావుంటే రాస్ నిర్వాహకులు, పద్మశ్రీ గ్రహీత స్వర్గీయ గుత్తా మునిరత్నం విగ్రహాన్ని సీజేఐ ఆవిష్కరించారు. అనంతరం జస్టిస్ ఎన్వీ రమణ మాట్లాడుతూ... ఎన్.జీ.రంగ, వినోభాబావే, రాజగోపాలనాయుడు వంటి స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా పని చేసిన వ్యక్తి మునిరత్నం అని తెలిపారు. మహిళలు, రైతులకు రాస్ సంస్థ ద్వారా సేవలు అందాయన్నారు. సంస్థ మరింత అభివృద్ధి చెందాలని సీజేఐ ఎన్వీ రమణ ఆకాంక్షించారు. అంతకుముందు కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఉదయం తిరుమల శ్రీవారిని సీజేఐ ఎన్వీ రమణ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ మహాద్వారం వద్ద టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ఘన స్వాగతం పలికారు. అనంతరం దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం రంగనాయక మండపంలో సీజేఐకు టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి స్వామివారి పట్టు వస్త్రాలతో సత్కరించి శ్రీవారి చిత్రపటాన్ని అందించారు.

## కేసీఆర్ కబంద హస్తాల్లో తెలంగాణ బందీ

మొదటిపేజీ తరువాయి..

మాట్లాడుతూ ఉప ఎన్నిక వస్తేనే సీఎం కేసీఆర్‌కు నియోజకవర్గం గుర్తుకు వస్తుందని వివేక్ మండిపడ్డారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఓట్లేసిన ప్రజలను కేసీఆర్ మర్చిపోతారని విమర్శించారు. కమిషన్‌లతో కల్వకుంట్ల కుటుంబం లక్షల కోట్లు సంపాదిస్తోందని వివేక్ వెంకటస్వామి ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో భారీగా అవినీతి జరిగిందన్నారు. కేంద్రమంత్రే స్వయంగా కాళేశ్వరం ప్రాజెక్టుపై స్పందిస్తూ అక్రమాలు జరిగాయని చెప్పడం ఇందుకు నిదర్శనమన్నారు. కుటుంబ పాలనలో తెలంగాణ రాష్ట్రం బందీ అయిందని వివేక్ వెంకటస్వామి మండిపడ్డారు. ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని ఉద్యమం చేసి రాష్ట్రాన్ని సాధించామన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినా కూడా ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ..సీఎం కేసీఆర్ క్షమాపణ చెప్పిన తర్వాతే మునుగోడులో అడుగుపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ నెల 21వ తేదీన మునుగోడులో కేంద్ర మంత్రి అమిత్ షా బహిరంగసభ ఉంటుందని ముందే చెప్పామని.. అయినా కుట్రపూరితంగా సీఎం కేసీఆర్ శనివారం సభ నిర్వహిస్తున్నారని విమర్శించారు. ఏం అభివృద్ధి చేశారని సీఎం మునుగోడుకు వస్తారని మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించారు. ఎక్కడ ఉప ఎన్నిక ఉంటే అక్కడ నిధులు కేటాయిస్తున్నారని, మునుగోడు బై పోల్ వస్తుందనే కొత్త పెన్షన్లు ఇస్తున్నట్లు తెలిపారు. మునుగోడు నియోజకవర్గం అంటే సీఎంకు అంత చిన్నచూపు ఎందుకని రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించారు. సిరిసిల్ల, సిద్దిపేట అభివృద్ధికి పెట్టిన ఖర్చు, మునుగోడు అభివృద్ధికి పెట్టిన ఖర్చు వివరాలు చెప్పాలని డిమాండ్ చేశారు. కల్వకుంట్ల కుటుంబంలో తెలంగాణ బందీ అయిందని.. ప్రస్తుతం విముక్తి కోరుకొంటోందని అభిప్రాయపడ్డారు. భవిష్యత్తుతరాలకోసం సరైన నిర్ణయం తీసుకొని ఉపఎన్నికలో కేసీఆర్ కి బుద్ధి చెప్పాలని మునుగోడు ప్రజలకు పిలుపునిచ్చారు. భూ నిర్వాసితులు 6 సంవత్సరాలుగా పరిహారం కోసం తిరుగుతున్నా, నాలుగు రోజులుగా ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. ఇప్పటికైనా కేసీఆర్ సర్కారు స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# వైభవంగా శ్రావణ శుక్రవార వేడుకలు

- భక్తి శ్రద్ధలతో నోములు, వ్రతాలు
- రామ కిష్టయ్య సంగన భట్ల...

సనాతన సాంప్రదాయాల వారసత్వ నేపథ్యం కలిగిన ప్రాచీన పుణ్య క్షేత్రమైన ధర్మపురిలో నిర్వహిస్తున్న శ్రావణ మాసోత్సవాల నేపథ్యంలో, నాలుగవ శుక్రవారం సందర్భంగా అత్యధిక



సంఖ్యాకులైన భక్తులు, యాత్రికులు గోదావరి స్నానాలకై తండోప తండాలుగా తరలి వచ్చారు. ఇటీవలి కాలంలో భక్తుల రద్దీ పెరుగుతున్న క్రమంలో, శ్రావణ మాసపు స్మార్త శ్రీకృష్ణ జన్మాష్టమితో కూడిన శుక్రవారం పర్వదినంనాడు ఉదయాత్పూర్వంనుండే పిల్లాపాపలతో, గోదావరి నదిలో మంగళ స్నానాలు ఆచరించి, మహా సంకల్పాది పూజలొనరించి, గోదావరి మాతను అర్చించారు. జీవనదియైన గోదావరి తమను ఎల్ల వేళలా కరుణించి, కాపాడాలని భక్తి ప్రపత్తులతో అర్థించారు. పర్వకాలంలో మహిళలు పెద్దసంఖ్యలో ముత్తయిదువులకు వాయినాలను సమర్పించుకున్నారు. మహా సంకల్పాలు, దాన ధర్మాది సత్కర్మలను ఆచరించారు. అధిక సంఖ్యలో భక్తులు సనాతన ఆచారంలో భాగంగా గోదావరి తీరంలో, కోడి, మేకలలాంటి జంతుబలులతో, మొక్కులు తీర్చుకున్నారు. నదివద్దే వంటలు చేసుకుని మాతకు నైవేద్యాలు సమర్పించి భుజించారు. గోదావరి పౌరోహితుల ఆధ్వర్యంలో తమ గోత్రనామాదులతో ప్రత్యేక పూజలు, మహా సంకల్పాదులను వేదోక్త సాంప్రదాయాచరణ ప్రకారం ఆచరించారు. అనంతరం దైవ దర్శనాల కొరకు ప్రధానాలయాలకు వెళ్ళి దైవ దర్శనాలు చేసుకుని ప్రత్యేక గోత్ర నామయుక్త పూజలను గావించుకున్నారు. శుక్రవారం సంబరాలలో అంబర చుంబిత భక్తి భావంతో భాగస్వాములై, గోదావరి స్నానాదులతో పునీతులు కావడానికి క్షేత్రానికి రాష్ట్రేతర ప్రాంతాల నుండి సైతం శ్రమకోర్చి అరుదెంచిన భక్తులు వివిధ ఆల యాలముందు బారులుతీరి దర్శనాలను చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

ఈసందర్భంగా దేవస్థానం లోని ప్రధానాల యాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు గావించారు. శ్రావణ మాస శుక్రవారాన్ని పురస్కరించుకుని, శ్రీవేంకటేశ్వర ఆలయంలో లక్ష్మీ హెూమాలను, లక్ష్మీసూక్త హవనాలను, శ్రీవేంకటేశ్వర, యోగానంద, ఉగ్ర నరసింహ ఆలయాలలో మహా క్షీరాభిష కాలు నిర్వహించారు. దేవస్థానం ఎసి, ఈఓ శ్రీనివాస్, ఆస్థాన



వేదపండితులు బొజ్జా రమేశ శర్మ, ముత్యాల శర్మ, అర్చక పురోహితులు బొజ్జా సంతోషశర్మ, సంపత్ కుమార శర్మ, రాజగోపాల్ శర్మ, పాలెపు ప్రవీణ్ శర్మ, అర్చకుల ఆధ్వర్యంలో, అభివృద్ధి కమిటీ పర్యవేక్షణలో ప్రత్యేక సాంప్రదాయక కార్యక్రమాలను నిర్వహించారు.

**భక్తుల శ్రావణ గోదావరి స్నానాలు....**

శివకేశవుల నిలయమైన ధర్మపురి క్షేత్రంలో శ్రావణ మాస పర్వదిన వేడుకల క్రమంలో శుక్రవారం అశేష భక్తులు పవిత్ర గోదావరి నదిలో మంగళ స్నానాలు ఆచరించారు. సనాతన సాంప్రదాయాచరణ ప్రకారం శ్రావణ మాసోత్సవ స్నానాలకై సుదూర ప్రాంతాలనుండి, శుక్రవారం ఉదయాత్పూర్వం నుండే ఏతెంచిన అధిక సంఖ్యా కులైన భక్తులు పవిత్ర గోదావరినదిలో మంగళ స్నానాలు ఆచరించి, వివిధ దేవాలయాలలో దైవ దర్శనాలు చేసుకు న్నారు. గోదావరీ తీరాన వెలసిన మహా లక్ష్మీ మందిరాన కొరిడే గుండయ్య శర్మ, నరహరి శర్మ, బాలకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషెక, పూజాదులను నిర్వహించారు. అలాగే శ్రీ సంతోషి మాత ఆలయంలో సంతోషిమాత వ్రత ప్రారంభ, ఉద్వాసన కార్యక్ర మాలను మధ్వాచారి విజయలక్ష్మి ఆధ్వర్యంలో భక్తజన సమక్షంలో నిర్వహించారు. క్షేత్రంలోని శ్రీయోగానంద, ఉగ్ర నారసింహ, శ్రీవేంకటేశ్వర, ఆంజనేయ, శ్రీరామలింగే శ్వర, అక్కపెల్లి రాజేశ్వర ఆలయాలలో, వాడవాడలలో గల శివ పంచాయతనాల యందు సాంప్రదాయ వేదోక్తరీతిలో కన్నుల పండువగా, భక్తి ప్రపత్తులతో ప్రత్యేక పూజలు, అర్చనలు గావించారు.

### కరోకే ట్రాక్‌లో పాటలు పాడుతూ
# ప్రేక్షకాదరణ పొందుతున్న సింగర్ బైరు బాబు

సంగీత సాగరంలో సప్త స్వరాల సరిగమ పదనిసలు శాస్త్రీయ సంగీతం లలిత సంగీతం అంటే ఇష్టం లేని వారంటూ ఎవరు ఉండరు. అలాగే కరోకే మ్యూజిక్ కూడా ఇదే కోవలోకి వస్తుంది. కరోకే వెర్షన్ అంటే కచేరి అని అర్థం. ఇది జపాన్ కు చెందిన సంగీత కళ. పాటలను లైవ్ ప్రదర్శనలు ఇవ్వడం, వాయిద్య పరికరాల సహాయం తోనే వీనుల విందైన సంగీతం ఆవిష్కరించబడుతుంది. ఈ పక్రియ ద్వారా మాటలు, పాటలు సంగీతం వేరు చేయబడుతుంది. ఇలా వేరు చేయబడిన మ్యూజిక్ తో గాయనీ గాయకులు పాటలు పాడుతారు. ఈ మధ్యకాలంలో పెళ్ళిలు,పేరంటాలకు ఎక్కువగా కరోకే ట్రాక్ లో పాటలు వింటున్నాము. అలాగే సోషల్ మీడియాలోను కరోకే ట్రాక్ పాటలు విస్తృతంగా వినబడుతున్నాయి. ఇలా కరోకే ట్రాక్ ద్వారా నాటి నేటి పాటలు పాడుతూ సోషల్ మీడియాతో ప్రేక్షకాదరణ పోందుతున్న సింగర్,యాక్టర్ జనగామ కు చెందిన బైరు బాబు. బైరు వెంకటయ్య, చంద్రమ్మ దంపతులకు జనగామ జిల్లా కేంద్రంలో గిర్నిగడ్డ ప్రాంతంలో జన్మించారు. బైరు లక్ష్మినారాయణ నామ దేవం కలిగినప్పటికి బైరు బాబుగానే జనగామ ప్రాంతంలో సుపరిచితులు. బాబు రేడియో నాటకాలు విని, చలనచిత్రాలు చూసి ప్రేరణ పొందారు. నటుడిగా, సింగర్ గా, డ్యాన్సర్ గా 25 సంవత్సరాల వయసు నుండే కళారంగంలో కృషి చేస్తున్నారు. వరుడా నీ ధర ఎంత? అనే ఉత్తమ నాటకాన్ని ఎన్నో వేదికల పైన ప్రదర్శించారు. అందులో మంచి పాత్రలో బాబు రాణించారు. సినీనటులు జెవి సోమయాజులు, కాంతారావు ఎందరో ప్రముఖులచే బహుమతులు, ప్రశంసలు అందుకున్నారు. ఈమంధ్యకాలంలో ముఖ్యంగా కరోకే ట్రాక్ ప్రక్రియలో బాగా వాడబడుతున్నారు. బాబు ప్రధానంగా పాడే పాటలు ఎన్నో మంచి పేరు తెచ్చి పెట్టాయి. ఇందులో ముఖ్యంగా “అనుబంధం ఆత్మీయత అంతా ఒక నాటకం”/ “ఎవరికి ఎవరు ఈ లోకంలో ఎవరికి తోడు”/ “పుణ్యభూమి నాదేశం నమో నమామి నన్ను కన్న నాదేశం”/ “నన్ను దోచుకుందువటే”/ అనే పాటలు ముందు వరసలో ఉంటాయి. కటక్ అంత రాష్ట్ర ప్రదర్శన ఇచ్చారు. అనేక వేదికలపై పలు ప్రదర్శనలు ఇచ్చారు. నేతాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షులుగా తోట సత్యం, గంగాధర్ వీరంతా సంగీతంపై ఒక సేవాదృక్పదం కలిగిన ఉన్నవారు ఒక బృందంగా ఏర్పాటు అయ్యారు. చిన్నప్పటినుండే పాటలు పాడాలని, డ్యాన్స్ చేయాలనే ఆసక్తి ని పెంచుకున్నారు. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, ఘంట సాల అనాటి తరం పాటలు



ఎక్కువగా పాడుతారు. రఫీ, సయ్యద్, గంగాధర్ మిత్రుల ప్రోత్సాహం బాబు కొండంత అండగా నిలిచింది. సభలు, సమావేశాలు, పెళ్లిళ్ల పేరంటాలలో కూడా అనేక వేదికల పైన పాటలు పాడిన గాయకుడు బాబు. జానపద నృత్యాలు చేయడం, సినిమా పాటలు డ్యాన్ చేయడంలో బైరు బాబు మంచి ప్రతిభ కలిగి ఉన్నారు. 36 సంవత్సరాల క్రితం కళా సౌండ్స్ ఏర్పాటు చేసి గ్రామపంచాయతి గ్రామ్ రికార్డ్, క్యాసెట్, సిడి, మెమరీ, యుట్యూబ్ వరకు కూడా ఆధునికరించబడుతూ ముందుకు సాగుతున్న నిరంతర సాధకుడు బాబు. తెలంగాణ మలి విడత ఉద్యమం, జనగామ జిల్లా సాధన ఉద్యమంలో మమేకమయ్యారు. 24 గంటల్లో 2000 పాటలు పైగా కరొకే ట్రాక్స్ లో పాడి గిన్నిస్ రికార్డు సాధించాలని ఆలోచనలో ఉన్న వీరి ఆశయం ఫలిస్తుందని ఆశిద్దాం.

**గుడికందుల కృష్ణ ప్రజామంటలు రిపోర్టర్**
**జనగామ, 9440973305**

# లలితామాత ఆలయంలో ఘనంగా కుంకుమార్చన

**జగిత్యాల ఆగస్ట్ 19 (ప్రజామంటలు):** బంధాల నుంచి నివృత్తి చేయడానికే భగవంతుడు అవతరిస్తాడని సభాపతి తిగుల్ల విషుశర్మ అన్నారు. ధర్మానికి హాని జరుగుతుంటే భక్తులను ఉద్ధరించడానికి సాక్షాత్తు శ్రీమన్నారాయణుడే అవతరించాడని అదే కృష్ణాష్టమి రోజని తెలిపారు. ఎప్పుడైతే సాదు, సంతులకు కష్టం ఏర్పడుతుందో, ధర్మం భ్రష్టుపడుతుందో అప్పుడు తాను సైతం అవతరిస్తానని అమ్మవారు చెప్పారని వివరించారు. శ్రావణ శుక్రవారం, శ్రీకృష్ణాజన్మాష్టమినీ పురస్కరించుకొని జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని లలితామాత ఆలయాప్రాంగణంలో శుక్రవారం మహిళలచే కుంకుమార్చన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. వైదిక క్రతువు తిగుల్ల విషుశర్మ మహిళలచే కుంకుమ పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. 108 శ్రీచక్ర సహిత లలితామాత ఆలయ ఫౌండరి ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూపతో పాటు సామూహిక కుంకుమర్చన కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు, మాతలు, సుహాసినిలు పాల్గొన్నారు. శ్రావణమాసంలో అమ్మవారికి కుంకుమ పూజలు చేయడంద్వారా అమ్మవారు మహిళల సౌభాగ్యం కాపాడుతుందని విషుశర్మ అన్నారు. ఆలయ ప్రాంగణంలో ప్రతి బుధవారం లలితామాత సహస్ర పారాయణం మహిళలచే నిర్వహిస్తున్నామని ఆలయ పౌండరీ ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప తెలిపారు. అయితే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్



ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డినీ ఆలయ కమిటీ పక్షాన సన్మానించారు. ఆలయంలో వచ్చే శుక్రవారం అమ్మవారికి కధంబా పుష్పాలతో అర్చన కార్యక్రమం ఉంటుందని, భక్తులు, మాతలు హాజరై లలితామాత ఆశీస్సులు పొందాలని ఆధ్యాత్మిక వేత్త పాంపట్టి రవీందర్ కోరారు. కార్యక్రమంలో మార కైలాసం, మహేశం, చెల్లం సత్తయ్య, వంగల అమర్ నాథ్, నాగేందర్, గట్టు రఘు, భద్రి, నలుమాసు మహేందర్, పాంపట్టి సులోచన, పెద్ది అశ్విని, అర్చన, లక్ష్మీ, ప్రసన్న, వనజ, కళ్యాణి పాల్గొన్నారు.

స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో భాగంగా సికింద్రాబాద్ బన్సీలాల్ పేట్ డివిజన్ లో దివ్యాంగులకు పండ్లు, మిఠాయిలు ను మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేసిన నామినేటెడ్ ఎమ్మెల్యే స్టీఫెన్ సన్.





జగిత్యాల పట్టణం లోని శాతవాహన యు.పి.ఎస్. వాణి నగర్ లో జరిగిన శ్రీ కృష్ణాష్టమి వేడుకలలో చిన్ని కృష్ణులు, గోపికల వేషధారణలతో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం

# రాగంపేటలో రోగులకు పండ్ల పంపిణీ

**చొప్పదండి ఆగస్ట్ 19 (ప్రజామంటలు):** స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా, రాగంపేట హనుమాన్ టెంపుల్ వద్ద మండల ప్రజా పరిషత్ చొప్పదండి అధ్యక్షులు



చిలుక రవీందర్, ముఖ్యఅతిథిగా పాల్గొని కమిటీ హెల్త్ సెంటర్లో రోగులకు మరియు రాగంపేటలో వృద్ధులకు పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు. రోగులకు అన్ని సేవలు మరియు సాధారణ ప్రసవాలు పెంచాలని మండలానికి పేరు తీసుకురావాలని ఆరోగ్యశాఖ సిబ్బందిని కోరారు. కార్యక్రమంలో చొప్పదండి మున్సిపల్ చైర్పర్సన్ గౌరవ గుర్రం నీరజ భూమా రెడ్డి, రాగంపేట గౌరవ సర్పంచ్ మామిడి లత రాజేశం, మండల వైద్యాధికారి రమాదేవి, నాయబ్ తాసిల్దార్ శ్రీనివాస్, ఆర్.ఐ. అరుణ్, ఎం.పీ.ఓ. రాజగోపాల్ పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, కౌన్సిలర్లు మహేష్, నలమాచు జ్యోతి రామకృష్ణ , కొత్తూరి స్వతంత్ర జ్యోతి నరేష్, కొట్టే అశోక్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, అంగన్వాడి టీచర్ సరోజన, ఆరోగ్య సిబ్బంది ప్రజలు మొదలగువారు పాల్గొన్నారు.



జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్ గ్రామంలో బక్క వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందగా అంత్యక్రియలకు శాగ ధనప్రకాష్ సుజనా ఫౌండేషన్ తరుపున 71 వ, కర్ర సహాయం చేసిన పౌండేషన్ చైర్మన్ దేవరాజ్.

# రామచంద్రపురంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**జనగామ ఆగస్ట్ 19 (ప్రజామంటలు):** శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు



వారి దివ్య ఆశీస్సులతో జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం రామచంద్రపురం గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శుక్రవారం ప్రారంభించారు. ఈ వేడుకలు నేటి నుండి మంగళవారం వరకు ఆధ్యాత్మిక ప్రవచనములు ఆధ్యాత్మిక పాటలు వివిధ పోటీలు నిర్వహిస్తారు. మంగళవారం 23వ తేదీన శ్రీకృష్ణ భగవానుని ప్రతిమను పల్లకి పైన ఊరేగింపు ఉంటుంది. ఆధ్యాత్మిక పండుగలో అందరూ పాల్గొని శ్రీకృష్ణ భగవానుని కృపకు పాత్రులు కాగలరని ప్రబోధ సేవా సమితి జనగామ చేర్యాల శాఖల అధ్యక్షులు ఇమ్మడి శ్రీనాధ్,పంచాక్షరి తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం గ్రామ సర్పంచ్ ఎస్. లక్ష్మి కనుకయ్య పాల్గొని శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించే ప్రబోధ సేవా సమితి ప్రతి సిద్ధాంత పీఠాన్ని ప్రత్యేకంగా అభినందించారు. మరిచిపోని జ్ఞానాన్ని గుర్తు చేసే విధంగా ఉందని ఆధ్యాత్మిక కార్యక్రమాలు బాగున్నాయని సర్పంచ్ ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనాథ్, పంచాంక్షారీ, యాదగిరి, సాయిరాజ్, రిషి, రజిత, లావణ్య, రమాదేవి, పద్మ, సావిత్రి, కవిత, అమృత శ్రీ, పాల్గొన్నారు.



చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామం ఆక్స్ ఫర్డ్ పాఠశాలలో కృష్ణాష్టమీ వేడుకలలో నిర్వహించారు. కృష్ణులు, గోపికా వేషధారణ లో ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయుడు అప్పాల సమ్మయ్య, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తదితరులు

### 75వ స్వాతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా వర్న కొండలో ఆకట్టుకున్న స్వాతంత్ర్య సమర యోధుల 75 ఫోటోలతో ఎగ్జిబిషన్

**ఇబ్రహీంపట్నం ఆగస్ట్ 19 (ప్రజామంటలు):** జిల్లా పరిషత్ ఉన్నత



పాఠశాల వర్న కొండ లో స్వతంత్ర భారత వజ్రోత్సవాల ద్విసప్తహము లో భాగంగా 75 మంది స్వాతంత్ర్య సమరయోధుల ఫోటోలతో కూడిన స్టాల్ ను మండల తహశీల్దార్ కుందారపు మహేశ్వర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, విద్యార్థులకు 75 సమరయోధుల ఫోటో లను పరిచయము చెయ్యడం ద్వారా విద్యార్థులు వారిని ప్రత్యక్షంగా చూసిన అనుభూతిని పొందుతారని తెలిపారు. ఇందుకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాసరెడ్డి ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీటీసీ ల ఫోరం కన్వీనర్ పొనకంటి చిన్న వెంకట్, ఉపసర్పంచ్ మంగిలిపెల్లి లక్ష్మణ్, కార్యదర్శి రాకేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిన్న రాజన్న, ఎస్ఎంసీ సభ్యులు మీర గంగాధర్, నాయకులు దొంతుల తుకారాం, ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి,ఉపాద్యాయులు రాజేందర్, మమత, మురళి, ఇమ్మనుయెల్, ఇబ్రహీం, భాగ్యలక్ష్మి, సిఆర్పి శివ కుమార్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సంగ్రామ స్ఫూర్తిని విద్యార్థులు నింపుకోవాలి

ఎమ్మెల్యే డా. రాజయ్య

**కరుణాపురం ఆగస్ట్ 19 (ప్రజామంటలు):** స్వాతంత్ర్య సంగ్రామ



స్ఫూర్తిని విద్యార్థులు నింపుకుని ముందుకు సాగాలని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం కరుణాపురం గ్రామంలో కరుణాలయం, సొసైటీ ఆఫ్ గెత్సేమనే సోషల్ సర్వీసు కరుణాపురం సంయుక్త ఆధ్వర్యంలో స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన రాజయ్య మాట్లాడుతూ.... ఎందరో త్యాగధనుల పోరాటాల ఫలితం నేడు పీల్చుకుంటున్న స్వేచ్ఛా వాయువులని అన్నారు. ప్రపంచ దేశాలకు తలమానికంగా బాసిల్లుతున్న భారతదేశం వజ్రోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నమని అన్నారు. ఈ సందర్భంగా రాజయ్య పండ్లు, స్వీట్లు విద్యార్థులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూట్ విద్యార్దులు జాతీయ సమైక్యత పై ప్రదర్శించిన కళాప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కరుణాలయం పాదర్ అలెక్స్, సి.డబ్ల్యు.సి, సోషల్ వర్కర్ శ్రీనివాస్, రాణి, సరళ తదితరులు పాల్గొన్నారు.



జనగామ జిల్లా కేంద్రంలోని గీత నగర్ గీతాశ్రమంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి పూజలు మొదలు పెట్టారు. స్వామి వారికి దీపం ధూపం, నైవేద్యం సమర్పించి శ్రీకృష్ణుని వేషంలో వచ్చిన వారికి . అయ్యగారు రాజేశ్వర్ ఆశీర్వాదము చేసి, భక్తులకు తీర్థప్రసాదాలు ఇచ్చారు.



కరీంనగర్ పట్టణం గిద్ద పెరుమాండ్ల స్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలకు హాజరైన మంత్రి గంగుల కమలాకర్. పాల్గొన్న నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, కార్పొరేటర్లు ఐలేందర్, బండారి వేణు, తోట రాములు, ఎడ్ల అశోక్, అర్ష మల్లేశం, యాదవ సంఘం నాయకులు



మూడో విడత ప్రజా సంగ్రామ యాత్ర సందర్భంగా నర్మెట్ట మండల అధ్యక్షుడు రాజు నాయక్ కు సన్మానం చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్

# నినాదాలతో దేశాన్ని పరుగెత్తించలేం!

ధరల పెరుగుదల, రూపాయి పతనం, నిరుద్యోగం, ఆర్థిక మాంద్యం ఇప్పుడు దేశాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. దేశ ఆర్థికవ్యవస్థ దెబ్బతింటోందన్న ఆర్థిక నిపుణుల హెచ్చరికలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరిక కావాలి. ప్రధాని మోడీ ఈ విషయాలపై ఎక్కడా మాట్లాడడం లేదు. ఎర్రకోట ప్రసంగంలోనూ వీటి గురించి ప్రస్తావించలేదు. వీటిని ఎలా అధిగమించబోతున్నారో కూడా చెప్పలేదు. గతంలో చెప్పిన వాగ్దానాలేవీ అమలుకాలేదు. లోక్‌సభ ఎన్నికలకు ముందు జరిగిన చివరి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భం గా ఎర్రకోట నుంచి ప్రధాని మోదీ మాట్లాడుతూ ప్రస్తావించిన అంశాలు ఏవీ అమలుకాలేదు. ఇప్పుడు కొత్తగా మరో 25 ఏళ్ల దార్శనికత గురించి చెబితే ప్రజలు నమ్ముతారా అన్నది ఆలోచించడం లేదు. తన ప్రభుత్వం సాధించిన విజయాలను,చేపట్టిన సంక్షేమ పథకాలను, సంస్కరణలను ఎంతగొప్పగా చెప్పినా పొయ్యిలో పిల్లి లేవని కుటుంబాలు కోకొల్లలు. ఇన్ని చెప్పిన ప్రధాని మోడీ మన రూపాయికి శస్త్రచికిత్స చేసే విషయాన్ని మరచిపోయారు. రూపాయి రోజురోజుకూ చిక్కి శల్యమవుతున్నా ప్రస్తావించడంలేదు. రూపాయి విలువ పెరగలేదు సరికదా మరింత దిగజారుతున్నా పట్టుకుని నిలపాలన్న తపన కానరావడం లేదు. కనీసం దానిని తాను అధికారం చేపట్టిన నాటి స్థాయికి తీసుకుని వద్దామన్న ప్రయత్నం కూడా జరగడం లేదు. ఈ మాంద్యాన్ని గమనించి అడుగులు వేద్దామన్న చిత్తశుద్ధి కానరావడం లేదు.అందుకే మోడీ ఎర్రకోట ప్రసంగంపై ఎక్కడా ఆసక్తి గానీ, ఆయన పిలుపుపై స్పందన గానీ కానరావడం లేదు. ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు, విదేశాల నుంచి నల్లధనాన్ని వెనక్కి రప్పించడం జరగలేదు. దేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో నిరుద్యోగంపైనా ప్రధాని పెదవి విప్పలేదు. ఇలా సమస్యలు వెన్నాడు తున్నా.. ప్రజలను పట్టించుకోకుండా రానున్న పాతికేళ్ల కాలం 'అమృతకాలం' అని చెప్పడం ద్వారా మరో మారు వంచించడం తప్ప మరోటి కాదు. వంచనలతో పాలన చేయలేమని మోడీతో పాటు,రాష్ట్రాల సిఎంలు కూడా గుర్తించాలి. నిరుద్యోగం,ద్రవ్యోల్బణం, జీఎస్టీలతో నిలువుదోపిడి చేస్తున్న తీరుపై స్పష్టత లేకుండా ఎంతకాలం మోసం చేస్తారు. అచ్ఛేదిన్ వాగ్దానం చేసి మరచిపోతే ఎలా అన్నది మోడీ గుర్తు చేసుకోవాలి. పాలకులు తాముచేసిన వాగ్దానాలపై కసరత్తు చేయకుండా మరింతగా ప్రజలను మభ్యపెడుతూ పోతే ఎలా అన్నది మననం చేసుకోవాలి. సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్.. అమృత్ కాల్, ఆజాదీకా అమృత్ మహోత్సవం ఇలా నినాదాలతో ప్రజల కడుపులు నిండవని గుర్తించాలి. అవరోధా లను, అవకాశాలను పారదర్శకంగా చర్చించి, భవిష్యత్ మార్గాన్ని సూచించడం విజ్ఞత అవుతుంది. కానీ సమస్యలను ముందు పెట్టుకుని వాటిని లేనట్లుగా చూపడం మోసం అవుతుంది. దేశ ఆర్థిక పరిస్థితి గతంలో ఓమారు దిగజారిన వేళ అప్పట్లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన పివి నరసింహారావు నడుం బిగించి చక్కదిద్ది, ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. పడిపోతున్న రూపాయిని పట్టుకుని లేపారు. విదేశీమారక నిల్వలను నిలబెట్టారు. ఇప్పుడలాంటి చొరవ కానీ, దక్షత కానీ పాలకలుకు లేకుండా పోయింది. కనీసం ఎందరికో భారతరత్నలు ఇస్తున్న ప్రభుత్వం పివి దార్శనికతను గుర్తించి..ఆయనను గౌరవించక పోవడం దారుణం కాక మరోటి కాదు. కనీసం ఆయన చూపి దక్షతనయినా పునికిపుచ్చుకోవడం లేదు. అనుత్పాదక రంగాలకు నిధులను వేలం వెర్రిగా ఖర్చు చేస్తూ పోవడం, దిగుమతులు పెంచడం వంటి చర్యలు దేశీయంగా ఆర్థికరంగాన్ని దెబ్బతీస్తూ వస్తోంది. ఉచిత పథకాలకు మంగళం పాడాల్సింది పోయి వాటిని పెంచుతు న్నారు. ఈ విషయంలో రాష్ట్రాలు విచ్చలవిడిగా నిధులను దుర్వినియోగం



చేస్తున్నాయి. దీనిని అర్థం చేసుకోని నేతల కారణంగా ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటోంది. తాజాగా మరోమారు ఇలాంటి భయాలు వస్తున్న వేళ కేంద్రం దిద్దుబాటు చర్యలు పూనుకోకుండా నినాదాలకే పరిమితం కావడం ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం కాక మరోటి కాదు. ప్రజలు, పరిశ్రమలు, ప్రభుత్వం ఎక్కువ మొత్తాలను పొదుపు చేసి, ఆ నిధులను పెట్టుబడులుగా ఉపయోగించి, వస్తుసేవల ఉత్పత్తినీ, ఎగుమతులనూ వృద్ధి చేసినప్పుడు మాత్రమే స్థిరమైన ప్రగతిని సాధించగలం. దిగుమతులను తగ్గిస్తూ పోతూ, ఎగుమతులపై దృష్టి పెట్టాలి. అనవసర వస్తువులను అదేపనిగా దిగుమతి చేసుకోవడం తగ్గించాలి. ఇబ్బడిముబ్బడిగా ప్రపంచ మార్కెట్ మనపై పెత్తనం చేయకుండా చూసుకోవాలి. భారత్ లాంటి దేశాల్లో పన్నులు సరళీకృతంగా ఉండాలి. జీఎస్టీని 28 నుంచి 5 శాతానికి పరిమితం చేయాలి. పన్నుల పేరుతో ఎలా బాదుతున్నారో చర్చించాలి. రకరకాల పన్నులపై చర్చించాలి. అవసరమైతే పార్లమెంటులో ప్రత్యేకంగా చర్చించే ధైర్యం చేయాలి. బ్యాంకుల రుణ వితరణలో లక్ష కోట్ల రూపాయల తరుగుదల కనిపించిందని రిజర్వుబ్యాంకు వెల్లడించడం గమనిస్తే, గిరాకీ మందగించడం వల్లనే కొత్త పరిశ్రమలు, వ్యాపారాలను పెట్టడానికి రుణాలు తీసుకునేవారు కరవవు తున్నారని స్పష్టమవుతుంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ తరచూ మాంద్యానికి గురవుతూనే ఉ ంటుంది. అది సహజ పరిణామం కూడా. ఆర్థిక మాంద్యాన్ని అధిగమించడానికి అమెరికా, బ్రిటన్, జర్మనీ వంటి దేశాలు ఒక సరళ సూత్రాన్ని పాటించి విజయం సాధించాయి. భారత్ కూడా అలాంటి ఉ ద్దీపన విధానాన్ని చేపట్టాలి. కొన్ని రంగాలు తమ సామర్థ్యం మేరకు ఉత్పత్తి సాగించలేక పోయాయి. ప్రభుత్వం తన వ్యయాన్ని పెంచితే ఆర్థిక వ్యవస్థలోకి ధన ప్రవాహం, దానితోపాటే గిరాకీ పెరిగి, పరిశ్రమలు తమ ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింత ఎక్కువగా వినియోగించుకుంటాయి. దీనికి ఉద్దీపనలు ఇవ్వాలే తప్ప కొందరు కార్పోరేట్లకు రుణాలను మాఫీచేయడం, ఎగవేతదారుల రుణాలను మాఫీ చేయడం దేశ అభివృద్ధి కాదు. అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబడే భాగ్యం కలిగిందని సంతోషపడుతున్న వేళ రూపాయితో పోల్చు కుంటే మనం ఎప్పటికీ బలహీనంగానే ఉ ంటున్నాం. బలహీన దేశాలైన సూడాన్ లాంటి దేశాల్లో మాత్రమే మనం బలవంతులం. 75ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సవాలు జరుపుకుంటున్న వేళ వెనక్కి తిరిగి చూస్తే మన ఆర్థిక ప్రగతి బలపడిందా లేక బలహీన పడిందా అన్నది రూపాయిని అడిగితే చెబుతుంది. ప్రధానంగా మనం రూపాయిని డాలర్‌తో పోలిస్తేనే మన బలం గురించి తెలుస్తుంది. డాలర్ మనకు అందనంతగా ఎదిగి పోతోంది. ఇది డాలర్ బలమో లేక మన రూపాయి బలహీనతో కానీ పాలకులు మాత్రం ఘనంగా అభివృద్ధి గురించి ఢంకా బజాయిస్తున్నారు. అంతెందుకు నోట్ల రద్దు జరగక ముందు ఉ న్న 500 రూపాయల విలువ ఇప్పుడు కొత్త రెండు వేల నోటుకు లేదంటే నమ్మగలమా? కానీ నమ్మాలి. ఆనాటి 500 నోటు ఇవాళ్టి రెండు వేల నోటు ఒకటే అన్న సంగతి బజారులో అడుగుపెడితే సామాన్యుడే చెబుతాడు. ప్రతి భారతీయుడికి ఇల్లు, విద్యుత్తు, గ్యాస్, నీరు, మరుగుదొడ్డి, నైపుణ్యాభి వృద్ధి, వైద్యం, బీమా వంటి సౌకర్యాలు అందాలి. దేశాన్ని ముందుకు తీసుకెళ్తామని చెప్పడం కాదు చేసి చూపాలి. అప్పుడే దేశం పురోగమిస్తుంది.



## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్.

# శ్రమిస్తేనే సంతోషం

శరభయ్య బాగా సంపాదించి ఆ డబ్బుతో తన కొడుకు శంకరయ్యకు వ్యాపారం పెట్టించాడు. వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా జరగడం ప్రారంభించింది. శంకరయ్య తన దగ్గర ఉ న్న డబ్బుతో పనివాళ్ళను పెట్టుకుని వ్యాపారాన్ని తన తండ్రి కన్నా మిన్నగా చేయడంతో శరభయ్య ఆనందానికి అవధులు లేకుండా పోయింది. కానీ ఒక రోజు తన తండ్రి దగ్గరకు వెళ్ళాడు శంకరయ్య. లేకుండా.

"నాన్న నాకు మీరు వ్యాపారం చేసి జీవనం సాగించడానికి సరిపడా ధనం సమకూర్చి పెట్టారు. నేనింత వరకు ఎలాంటి కష్టం రాకుండా పెరిగాను. కానీ నాకు ఎక్కడో తెలియని అసంతృప్తి నెలకొంది. సంపాదించిన దానిని నేను పేదవారికి ధానం కూడా చేస్తున్నాను. అన్న దానం, విద్యాదానం ఇలా నాకు చేతనైనంత వరకు నేను చేస్తున్నా నాకు సంతృప్తిగా లేదు. ఇక ఏం చేయాలో అర్థం కావడం లేదు " అంటూ ఆవేదన వెలిబుచ్చాడు.

శంకరయ్య ఓ చిన్న నవ్వి నీ ఇబ్బంది నాకు అర్థం అయింది. నేను చెప్పినట్టు ఓరెండు రోజులు చెయ్య మన్నారు. సరే అదేంటో త్వరగా చెప్పన్నాడు శంకరయ్య. రేపు ఉదయం వ్యాపారాన్ని పనివాళ్ళకు అప్పజెప్పి రమ్మన్నాడు. వచ్చిన వెంటనే పార చేతికిచ్చి నువ్వు నా కొడుకువని చెప్పకుండా ఒకరోజు వారి వద్ద పనిచేసి రమ్మని పంపాడు.

అక్కడికి వెళ్ళగానే శంకరయ్య ఒడ్డు, పొడుగు చూసి టక్కుమని పనిలో పెట్టుకున్నాడు. సాయంత్రం దాకా ఒళ్ళొంచి పని చేసాడు శంకరయ్య చెమట్లన్నీ దిగ్గారి పోతున్నాయి. సాయత్రం అవగానే శంకరయ్యను పిలిచిన యజమాని పనిని అభినందిస్తూ కూలి డబ్బులు చేతికిచ్చాడు. అది అదుకున్న క్షణం శంకరయ్యకు ఉదయం నుండి పడిన శ్రమ అంతా మటుమాయమైపోయింది.

వెంటనే తండ్రి వద్దకు వెళ్ళిన శంకరయ్య



తండ్రిని గట్టిగా కౌగలించుకొని తనకు తెలిసి వచ్చేలా చేసినందుకు కృతజ్ఞత చెప్పాడు.ఎప్పుడైనా సరే శారీరక శ్రమ చేసినప్పుడే మనిషికి నిజమైన సంతోషం. కూర్చుని తింటే కొండలైనా కరిగిపోతాయి. అలాంటిది శారీరక శ్రమ చేస్తూ సంపాదన ఆర్జిస్తే ఆ ఆనందం ఎప్పటికీ మనతో నిలిచిపోతుంది అన్న విషయం గ్రహించిన శంకరయ్య ఆ క్షణం నుంచి తాను కూడా కష్టపడుతూ కష్ట పడిన వాళ్ళకు శ్రమకు తగ్గ వేతనం ఇస్తూ చాలా ఆనందంగా జీవనం గడపటం అలవాటు చేసుకున్నాడు.

-సింగంపల్లి శేష సాయి కుమార్, రాజంపేట,8639635907




**తెలుగు భాషాభిమానుల, పాఠకుల కోసం....**

తెలుగు భాషపై అభిమానంతో, అనురక్తితో గత నెలరోజులుగా, బహుభాషావేత్త, భాషాశాస్త్రవేత్త, పండితుడు, అనువాదకుడు, కేంద్ర సాహిత్య అకాడమీ బిరుదుచే గౌరవింపబడిన డా. నలిమెల భాస్కర్,. ప్రతి రోజు ముఖపుస్తకంలో రాస్తున్న విలువైన తెలుగు భాషా సొగసులను, విరుపులను, జాతీయాలను, వాడుక పదాల పుట్టుపూర్వోత్తరాలను కలగలిపి, ఇతర భాషలలో ఉన్న సమానార్థకాలను విశ్లేషిస్తున్నారు. ఆయన కలం నుండి జాలువారుతున్న అనేక అంశాలను, తెలుగు భాషాపై అనురక్తిగల పాఠకుల కోసం ప్రతిరోజూ కొన్నిటిని అందిస్తున్నాం. -ఎడిటర్

# నా తెలుగ్ భాష శీర్షికకు

శిష్ట వ్యావహారిక తెలుగుకుదాదాపు సమానార్థకమైన తెలంగాణతెలుగుపదాలు: ప్రాతఃస్మరణీయుడు, చిరస్మరణీయుడు (ఆయినెనునిత్తెపొద్దుగాల్లలెవ్వంగనేతల్సుకోవాలె), భళు ్ళనతెల్లవారింది(తెల్లటనతెల్లారింది), గోధూళివేళ(గోజలచ్చేయాల్ల),తలప్రాణం తోకకొచ్చింది(పాణం కొలికిలకు వచ్చింది), ఆరోగ్యం జాగర్త(పాణం పైలం), బావున్నారా?(మంచిగున్నరా?),ఏకత్రాటి మీద నడిచారు(ఒక్క కట్టు మీద ఉన్నరు,ఒక్క మూటి మీద వున్నరు), ఆఘమేఘాల మీదఆసుపత్రికితరలించారు (చేతులమీదచేతులమీదనేదవాకానకుకొండవోయిన్రు), వెంట్రుకవాసిలోతప్పింది (ఎంటికెమందంల,ఎంటికంతల పోయింది),అర్థరాత్రి(చెరి సగం రాత్రి), పూచిక పుల్ల ఎత్తు పని చేయడు(ఇటున్నపుల్లఅటుపెట్టడు),కాళ్ళా వేళ్ళాప్రాధేయపడ్డాడు (కాల్లుకడుపులుపట్టుకున్నడు), తలెత్తుకొని తిరగలేక పోయాడు (మొకమే లేకుంట అయ్యింది),తలా తోకా తెలీదు(తోక తెల్వది తొండెం తెల్వది),హస్తిమశకాంతరం (జమీన్‌ఆస్మాన్‌ఫరక్),ఆలుమగలుఅన్యోన్యంగావున్నారు(పిట్టకుపిట్టసో పతోలె వున్నరు),దయనీయంగా(గోస గోసోలె),అర్ధాకలితో వున్నాడు(సగంకడుపుకుతిన్నడు),రంగుపడుద్ది(డాగ్ బిటాయించుతడు),బైఠాయించారు(అడ్డబిటాయిచిర్రు), తేడారాదులెద్దురూ(ఫరక్పడదితియ్యండ్రి).ెండింటికీ ఏమీ ఫరక్(పృథక్ నుండి వచ్చిందా?)పడదండీ!

బ్రాకెట్లో ఇచ్చినవి తెలంగాణ మాటలు,వాక్యాలు. (17-07-2022)

అందమైన అమ్మాయిల గురించి మన భాషలో రకరకాల అభివ్యక్తులూ,పోలికలూ వున్నాయి. తెలంగాణ విషయాని కొస్తే అవి జీవితానికి మరింత దగ్గరగా వున్నాయనిపిస్తుంది.చూద్దాం:ఆ పిల్ల ముద్దుగున్నది.ఆ పొల్ల ఎర్రగ బుర్రగున్నది.పిల్ల సక్కదనమే సక్కదనం.రామసక్కమసోంటి పిల్ల.శిదిమి దీపం బెట్టుకునేటట్టున్నది.ముడితె మాసిపోయేటట్టున్నది (పాండురంగమాహాత్మ్యంలో తెనాలి వాడారిది).శిల్పోలె వున్నది.బొమనిపురుగోలె వుంది.ముక్కు కొచ్చెగ కోటవెట్టినట్టు సూడసక్కదనంగ వున్నది.కండ్లు జోతులోలె వున్నై.నాలికె సన్నం.(.లవంగాలు తింటదో ఏందోగని)..మాటలు మంచిగ మాట్లాడుతది.గున్నమెడల పిల్ల.కడగల్ల మొకం.మొకం తుడిశిన అద్దమోలె వున్నది.పిల్ల కడిగిన ముత్తెం.బొమ్మలు(కనుబొమలు) దిద్దినట్టున్నై.పిల్ల రూపు శాపోలె సక్కగుంది. అందగత్తె, సుందరాంగి,ముఖం చంద్రబింబంలా వుంది.కలువకంటి, మనోహరం.. మనోజ్ఞం..రమ్యం.. రమణీయం.. కమనీయం..సురుచిరం..సుందరం..ఇటువంటి బతుకు వాసనలకు దూరమైన పదజాలం జానపదుల్లో వుండదు,ఏ ప్రాంతం వారైనా

డా. నలిమెల భాస్కర్, 14-07-2022

## నగరంలో పలు ఆలయాల్లో శ్రీకృష్ణాష్టమి సందడి

హైదరాబాద్,ఆగస్ట్19 : రాష్ట్ర ప్రజలకు మంత్రి హరీశ్ రావు సహా పలువురు మంత్రులు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. కృష్ణ భగవానుడు అవతరించిన పర్వదినం శ్రీ కృష్ణాష్టమి అని చెప్పారు. అందరి జీవితాల్లో అడ్డంకులు తొలగించి సుఖ సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. ఈమేరకు మంత్రి హరీశ్ రావు ట్వీట్ చేశారు. ఇదిలావుంటే హైదరాబాద్‌లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా మొదలయ్యాయి. శుక్రవారం తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు క్యూకట్టారు. బంజారాహిల్స్ ఇస్కాన్ గోల్డెన్ టెంపుల్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకృష్ణ నామస్మరణతో ఇస్కాన్ ఆలయాలు మార్మోగాయి. ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైష్ణవ ఆలయాల్లో కూడా కృష్ణాష్టమి వేడుకలు గనంగా నిర్వహించారు. అల్లరి కృష్ణుడు పుట్టినరోజు పిల్లలకూ పెద్ద పండుగే. బాలకృష్ణుడు చేసిన అల్లరి ఈ పిల్లలకు తెలియచేస్తూ పలుచోట్ల గోకులాష్టమి నిర్వహించారు.

# రాజయ్య చిత్రాలు... సజీవ రూపాలు

## ఆగస్టు 20...కాపు రాజయ్య వర్ధంతి

కాపు రాజయ్య. ఈ పేరు తెలియని తెలుగు వారు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. కాపు రాజయ్య ( ఏప్రిల్ 7, 1925 – ఆగష్టు 20, 2012) తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు. గ్రామీణ నేపథ్యం గల చిత్రాలకు ఆయన పెట్టింది పేరు. ఈయన చిత్రపటాలు ప్రపంచం లోని పలు దేశాలలో ప్రదర్శింప బడడం తెలుగు వారికి గర్వకారణం.

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో ఊరూరా వీధి వీధిన, వాడవాడలా ప్రదర్శితాలై, ఉద్యమ కారుల తో మమేకమైన తెలంగాణ గ్రామీణ సాంస్కృతిక రూపాలు అయిన బోనాలు, బతుకమ్మలు, ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు జరిగి పాలనా పగ్గాలు తెరాస చేపట్టాక, అధికారిక పండుగలుగా ప్రకటింప బడటం అందరికి తెలిసిందే. అయితే రాజయ్య ఆయా సాంస్కృతిక వారసత్వ ప్రతీకలను కళా రూపాలుగా దశాబ్దాల క్రితమే కాన్వాసుపై చిత్రీకరించి గ్రామీణ సంస్కృతి ప్రాధాన్యత చాటి చెప్పారు.


దైవదత్తమైన ఆయన కుంచెతో ఏ గీత గీసినా, ఆ కుంచె వాటికి ప్రాణం పోసేది. అందుకే ఆయన చిత్రాలు జీవం పోసుకుని కళ్లముందు సజీవంగా కదలాడుతున్నట్లు కనిపిస్తాయి. గ్రామీణ జీవితాలను నిశితంగా పరిశీలించి, సృజనాత్మకత ఉట్టి పడేలా ఆయన వేసిన చిత్రాలు సహజత్వానికి ప్రతిబింబాలు. నిజానికి ఆ చిత్రాలు సామాన్యమైన జనజీవనం తో ముడివడి ఉ న్నవే. చీరలపై కనిపించే కోలాటం వంటి బొమ్మలు, కూడా వసంత కేళి, రాధాకృష్ణుల చిత్రం, 'పొలం పనులు' సోది చెప్పే మహిళ, పాలమ్మో పాలు అంటూ వీధుల్లోకి వెళ్ళే గొల్లభామల చిత్రాలు, వడ్డెర మహిళ, ఎల్లమ్మ జోగి ఒక్కొక్కటి రాజయ్య మునివేళ్లతో అలవోకగా చిత్రీకరించిన ఒక కళా ఖండమే. తెలంగాణ పల్లె సీమలకు సంబంధించి జానపదుల జీవితాలతో పెనవేసుకున్న సహజ దృశ్యాలను చిత్రించిన కళాకారులు మరొకరు లేరనేది నూటికి నూరుపాళ్లు నిజం.

కాపు రాజయ్య మెదక్ జిల్లా సిద్ధిపేటలో 1925 ఏప్రిల్ 7వ తేదీన జన్మించారు. హైదరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో ఆయన చిత్రకళలో డిప్లమా పొందారు. డ్రాయింగ్‌లో మద్రాసు ప్రభుత్వ డిప్లమా కూడా పొందారు.1963 లో తాను స్థాపించిన లలితకళా సమితి / అకాడమీ ద్వారా ఆయన చెకోస్లోవికియా, హంగేరి, రుమేనియా, బల్గేరియా దేశాల్లో ప్రదర్శనలు పెట్టారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన ఆయన కళారంగంలో అత్యున్నత స్థాయికి చేరుకున్నారు. చిన్న వయస్సు లోనే తండ్రి మరణించడంతో ఆయన తీవ్రమైన ఇబ్బందుల పాలయ్యారు. కాపు రాజయ్య కుటుంబాన్ని తండ్రి మిత్రుడు మార్క చంద్రయ్య ఆదుకున్నారు. చిత్రకళలో కాపు రాజయ్యకు కుబేరుడు అనే ఉపాధ్యాయుని ప్రోత్సహించారు. ఉన్నత పాఠశాల లో చదువు తున్నపుడు ఆయన మొదటి చిత్ర



ప్రదర్శన జరిగింది. ఆ తర్వాత దాదాపు ఏడు దశాబ్దాలకు పైగా ఆయన తన కుంచెతో చిత్రాలకు ప్రాణప్రతిష్ఠ చేశారు. తెలుగు చిత్ర కళకు అంతర్జాతీయ కీర్తిని ఆర్జించి పెట్ట గలిగారు.

రాజయ్య తొలి చిత్రాలు సంప్రదాయబద్దమైన, కాలపరీక్షకు నిలిచిన ప్రాచ్య విధానంలో, అంటే వాష్ పద్ధతిలో



చిత్రాలు వేశారు. ఆ తర్వాత నకాషీ చిత్రకారుల అద్భుతమైన టెక్నిక్ ఆయను ముగ్ధుడ్ని చేసింది. దాంతో టెంపరా రంగుల వాడకాన్ని ప్రారంభించారు. నకాషీ చిత్రకారులంటే ఆయనకు ఎనలేని అభిమానం. ఇరవై ఏళ్ల పాటు 1950 నుంచి 1970 వరకు ఆయన టెంపరా చిత్రాలు వేశారు. రాజయ్యను 50కి పైగా అవార్డులు వరించాయి. రాష్ట్రప్రభుత్వం ఆయనను 1966లో రజత పత్రంతో, 1969లో తామ్ర పత్రంతో సత్కరించింది. 1975లో ఆయనకు చిత్ర కళాప్రపూర్ణ సత్కారం లభించింది. సీనియర్ ఫెలోషిప్ (1988 లో భారతదేశ ప్రభుత్వం చే), 1992లో తెలుగు విశ్వ విద్యాలయం నుండి చిత్రలేఖనంలో విశిష్ట పురస్కారం లభించింది. రాజయ్య 1993లో కళా ప్రవీణ, 1997లో కళా విభూషణ్, 2000లో హంస, 2007లో లలిత కళారత్న అవార్డు అందుకున్నారు. విదేశాల్లో సైతం ఆయన చిత్రాల ప్రదర్శనలు జరిగాయి. రాజయ్య చిత్రాలు పార్లమెంటు హౌస్, న్యూఢిల్లీలోని నేషనల్ గ్యాలరీ ఆఫ్ మోడరన్ ఆర్ట్, సాలార్‌జంగ్ మ్యూజియం, ఆంధ్రప్రదేశ్ లలితా కళా అకాడమీల్లో ప్రదర్శనకు ఉంచారు.

గ్రామీణ పేదల జీవన వైవిధ్య భరితమైన అశేష అజరామర చిత్రాలకు ప్రాణం పోసి, తెలుగు వారి ప్రాచీన కళా రూపాల ను దిగంతాలకు పరిచయం చేసి తెలుగు వారి హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోయిన కాపు రాజయ్య 20 ఆగష్టు 2012 ఆగస్టు 20న 87వ ఏట తనువు చాలించి శాశ్వత చిత్తరువుగా జన హృదయాలలో నిలిచి పోయారు.



రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494

# ఆలయాలకు శ్రావణశోభ

## గోదావరి తీరాల్లో భక్తుల సందడి

కరీంనగర్,ఆగస్ట్19 : శ్రావణ మాసం శుక్రవారం సందర్భంగా గోదావరి తీరంలో భక్తులు పోటెత్తారు. కృష్ణాష్టమి కూడా కలసి రావడంతో భక్తుల సందడి కనిపించింది. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, చేయించారు. వేములవాడ మొదలుకుని ధర్మపురి, కాళేశ్వరం, బాసర తదితర క్షేత్రాలకు భారీగా భక్తులు తరలివచ్చారు. స్వామికి ప్రత్యేక పూజలు చేయించారు. కాళేశ్వరంలో గోదావరి స్నానాలు చేసిన భక్తులు స్వామి దర్శనం చేసుకున్నారు. ధర్మపురిలో కూడా గోదావరి స్నానాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. గోదావరి కళకళలాడుతండడంతో ప్రజలు భారీగా తరలి వచ్చారు. బాసరలో కూడా అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. వేములవాడలో భారీగా భక్తులు తరలివచ్చారు. గుండంలో స్నానాలు ఆచరించి కోడె మొక్కులు తీర్చుకున్నారు. ఇకపోతే కోటిలింగాల గోదావరి తీరం భక్తులతో నిండిపోయింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ వాహనాల్లో అధిక సంఖ్యలో తరలివచ్చారు. గోదావరి నదిలో పుణ్యస్నానాలు చేశారు. ఈశాన్య మెట్లు దాటి ఆలయం ముంగిట వరకు నీరు నిలిచి ఉండటంతో నదిలో ఉసిరి వృక్షం వద్ద ఉన్న విగ్రహాలకు పూజలు చేశారు. అనంతరం ఆలయంలోని శ్రీ పార్వతీ కోటేశ్వర స్వామిని దర్శించుకొని, మొక్కులు చెల్లించుకున్నారు.మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధిలోని ఏడుపాయల దుర్గామాత ఆలయం భక్తులతో సందడి నెలకొన్నది.

వివిధ ప్రాంతాల నుంచి చేరుకున్న భక్తులు మంజీరా నదిలోని పాయల్లో పుణ్యస్నానాలు చేసి దుర్గామాతను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి ఒడిబియ్యం, కుంకుమార్చనలు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఏడుపాయల్లో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా తగిన భద్రత చర్యలు చేపట్టారు. చిట్కుల్ గ్రామ శివారులోని చాముండేశ్వరీ ఆలయంలో భక్తుల సందడి నెలకొన్నది. హైదరాబాద్, నిజామాబాద్, సిద్దిపేట, జహీరాబాద్, నారాయణఖేడ్, సంగారెడ్డి తదితర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయం సమీపంలో ఉన్న మంజీరానదిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకుని కుంకుమార్చన, ఒడిబియ్యం సమర్పించారు. భక్తులు ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దేశాన్ని నిర్మించే పనిలో ఉన్నాం

**ఇది ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినంత ఈజీ కాదు**

**గోవాలో ఇంటింటికీ నీరు అందించే కార్యక్రమం**

**వర్చువల్‌గా పాల్గొన్న ప్రధాని మోడీ**



న్యూఢిల్లీ,ఆగస్టు19:

జల్ జీవన్ మిషన్ కింద మూడేండ్లల్లో 7 కోట్ల గ్రామాలకు మంచినీటి సౌకర్యం కల్పించామని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. శుక్రవారం ఆయన గోవాలో హర్ ఘర్ జల్ ఉత్సవ్ లో వర్చువల్ విధానంలో పాల్గొని మాట్లాడారు. స్వాతంత్య్రం వచ్చిన 70 ఏండ్లల్లో కేవలం 3 కోట్ల గ్రామాలకు మాత్రమే పైప్ లైన్ ద్వారా మంచినీళ్లు ఇచ్చారని మోడీ తెలిపారు. దేశం గురించి పట్టించుకోని వ్యక్తులు.. దేశ వర్తమానం, భవిష్యత్ గురించి కూడా పట్టించుకోరన్నారు. ఓ దేశాన్ని నిర్మించడం అంత ఈజీ కాదన్నారు. ఎక్కడైనా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి పెద్దగా కష్టపడాల్సిన అవసరం లేదని, అయితే దేశాన్ని నిర్మించడానికి కఠోర శ్రమ తప్పనిసరి అని ప్రధాని మోడీ అన్నారు. తాము దేశ నిర్మాణ మార్గాన్ని ఎంచుకున్నామని చెప్పారు. అందుకే తాము ప్రస్తుత, భవిష్యత్తు సమస్యలను, సవాళ్లను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని మోడీ తెలిపారు. కాగా, గోవాలోని గ్రామీణ ప్రాంతాల్లో నివసించే అన్ని కుటుంబాలకు ఇంటింటికీ మంచి నీటిని అందజేయాలన్న లక్ష్యం సాకారమైనందుకు రాష్ట్ర ప్రభుత్వం హర్ ఘర్ జల్ ఉత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహించింది. దేశం గురించి పట్టించుకోనివారు, ఆ దేశ ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తారని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ సందర్భంగా చెప్పారు. గడచిన ఎనిమిదేళ్లలో ఎన్డీయే ప్రభుత్వం చేసిన కృషిని వివరించారు.

జల జీవన్ మిషన్ క్రింద గత మూడేళ్లలో తన ప్రభుత్వం దాదాపు ఏడు కోట్ల గ్రామీణ కుటుంబాలకు కొళాయి నీటిని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు, నీటి కనెక్షన్లను ఇచ్చిందని చెప్పారు. గ్రామాల్లో ఈ పథకం క్రింద ఇప్పటి వరకు 10 కోట్ల కనెక్షన్లను ఇచ్చినట్లు చెప్పారు. దేశ నిర్మాణానికి శ్రమించడం తప్పనిసరి అన్నారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి పెద్దగా శ్రమపడవలసిన అవసరం లేదని, కానీ దేశాన్ని నిర్మించడానికి కఠోర శ్రమ తప్పనిసరి అని తెలిపారు. తాము దేశ నిర్మాణ మార్గాన్ని ఎంచుకున్నామని చెప్పారు. అందుకే తాము ప్రస్తుత, భవిష్యత్తు సవాళ్లను, సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. దేశం గురించి పట్టించుకోనివారు దేశం ఎదుర్కొంటున్న, ఎదుర్కొనబోతున్న సవాళ్లను కూడా పట్టించుకోరని తెలిపారు. అలాంటివారు నీటి గురించి పెద్ద పెద్ద మాటలు చెబుతారని, ఆ మాటలను అమలు చేసేందుకు గొప్ప దార్శనికతతో పనిచేయరని అన్నారు. గోవాలోని గ్రామీణ ప్రాంతాల్లో నివసించే అన్ని కుటుంబాలకు నూటికి నూరు శాతం కుటుంబాలకు కొళాయి నీటిని అందజేయాలన్న లక్ష్యం సాకారమైనందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. వీడియో లింక్ ద్వారా మోడీ మాట్లాడారు. గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, కేంద్ర జల శక్తి మంత్రి గజేంద్ర సింగ్ షెఖావత్ పనజీలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు.

## రేపిస్టులకు క్షమాభిక్ష పెట్టడం అన్యాయం


మొదటిపేజీ తరువాయి..

విజ్ఞప్తి చేశారు. '2002 నాటి బిల్కిస్ బానో అత్యాచారం కేసులో 11 మంది దోషులను విడుదల చేసిన విషయంలో బాధాతప్త హృదయంతో మీకు ఈ లేఖ రాస్తున్నాను.సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రూపొందించిన 1992 విధానం ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం సవరించిన విధానం ప్రకారం వారిని రిమిషన్‌కి అనర్హులుగా ప్రకటించవచ్చు. రేప్ వంటి నేరాలు మన సామాజిక స్పృహను కుదిపేస్తాయి. శిక్ష పడిన రేపిస్టులు స్వతంత్ర దినోత్సవం నాడు బయటికి రావడంతో ప్రతీ పౌరుడుకు వెన్నులో వణుకు పుడుతోంది' అని పేర్కొన్నారు. ఈ కేసును సీబీఐ దర్యాప్తు చేసిందని, సీబీఐ ప్రత్యేక కోర్టు వారికి శిక్ష విధించిందని గుర్తు చేశారు. సీబీఐ దర్యాప్తు చేసిన కేసుల్లో దోషుల శిక్షను తగ్గించడం లేదా విడుదల చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని, అలాంటి కేసుల్లో కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించాలని సీఆర్పీసీ సెక్షన్ 435(1)(ఏ) చెబుతుందని ప్రస్తావించారు. ఈ కేసులో 11 మంది దోషుల విడుదలకు కేంద్ర ప్రభుత్వంతో గుజరాత్ ప్రభుత్వం సంప్రదింపులు జరిపిందో లేదో స్పష్టత లేదని తెలిపారు. క్రిమినల్ అప్పీల్ నెంబరు 490-491/2011 కేసులో 2012 నవంబరు 20న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు 1992 నాటి విధానం స్థానంలో 2014లో సవరించిన రిమిషన్ విధానం వచ్చింది. ప్రభుత్వాలు రిమిషన్ అధికారాలను ఏకపక్షంగా ఉపయోగించవద్దని, స్వాభావిక పక్రియ, వాస్తవిక దృష్టితో రిమిషన్ అధికారాలను ఉపయోగించాలని సుప్రీంకోర్టు తన తీర్పులో స్పష్టం చేసిందని పేర్కొన్నారు. 11 మంది దోషులను విడుదల చేస్తూ తీసుకున్న నిర్ణయంలో తగిన పక్రియ, వాస్తవిక దృష్టిని పరిగణలోకి తీసుకున్నారో లేదో స్పష్టత లేదని తెలిపారు. 'ఈ క్రూరమైన నేరం జరిగినప్పుడు బిల్కిస్ బానో వయస్సు 21 సంవత్సరాలు కాగా ఆమె ఐదు నెలల గర్భిణీ. రేపిస్టులు బయటకు రావడాన్ని , ఈ పూలదండలు వేసి స్వాగతం చెప్పడాన్ని చూసి బానో మనసు ముక్కలయ్యి ఉంటుంది. కాబట్టి ఈ వ్యవహారంలో జోక్యం చేసుకొని దోషుల విడుదల నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా చర్యలు చేపట్టి చట్టాలపై విశ్వాసాన్ని, మానవత్వాన్ని కాపాడాలని సుప్రీంకోర్టుకు అభ్యర్థిస్తున్నాను' అని కవిత విజ్ఞప్తి చేశారు.

## హైదరాబాద్‌లోని పలుప్రాంతాల్లో భారీ వర్షం

మొదటిపేజీ తరువాయి..

యూసుఫ్‌గూడా ప్రాంతాల్లో వర్షం పడింది. పలు ప్రాంతాల్లో రహదారులు జలమయమయ్యాయి. వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ప్రయాణికుల అవస్థలు పడ్డారు. ట్రాఫిక్ జామ్ తో పలు ప్రాంతాల్లో ప్రజలు



ఇబ్బందులు పడ్డారు. వాహనదారులు, రోడ్ల పక్కన తోపుడు బండ్ల వ్యాపారులు ఇళ్లకు వెళ్లే క్రమంలో ఇబ్బందులు పడ్డారు. ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాలతో రాగల రెండు మూడు గంటల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ముఖ్యంగా ఆదిలాబాద్, కొమరం భీం,నిర్మల్, మంచిర్యాల, జగిత్యాల, నిజామాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి,మెదక్ , వికారాబాద్ ,రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, సిద్దిపేట, జనగాం, సూర్యాపేట, నల్గొండ, ఖమ్మం ,మహబూబాబాద్, వరంగల్ ,కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి ,జయశంకర్ భూపాలపల్లి, నారాయణపేట్, జోగులాంబ గద్వాల, హన్మకొండ, యాదాద్రి భువనగిరి, వనపర్తి జిల్లాల్లోని పలు ఏరియాల్లో తేలిక పాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.



# అమెరికా వీసాల కోసం మళ్లీ కష్టాలు

## స్లాట్ ఓపెనింగ్స్ లేక అవస్థలు కనీసం 500 రోజులు పడుతుందని వెల్లడి

న్యూఢిల్లీ,ఆగస్ట్19: అమెరికా వీసాల కోసం మళ్లీ కష్టాలు పెరిగాయి. కరోనా విజృంభణ తరవాత మూసివేసి ప్రాజెసింగ్ ఇప్పటికీ తెరచుకోలేదు. దీంతో అమెరికా వెళ్లాలనుకున్న వారికి వీసా దొరక్క కష్టాలు పడుతున్నారు. విజిటర్స్ వీసాకు దరఖాస్తు చేసుకున్నోళ్లు స్లాట్ కోసం కనీసం 500 రోజులు ఆగాల్సిన పరిస్థితి ఏర్పడింది. చాలా దేశాలు కరోనా ఆంక్షలను సడలిస్తుండడం, అంతర్జాతీయ విమాన సర్వీసులను మొదలు కావడంతో చాలా మంది భారతీయులు విదేశాల్లో పర్యటనకు ప్లాన్ చేసుకుంటున్నారు. దీంతో యూఎస్ వీసాకోసం విపరీతంగా అప్లికేషన్లు వస్తున్నాయి. దీంతో ప్రాసెసింగ్‌కు టైం పడుతోందని అధికారులు చెప్తున్నారు. విజిటర్స్ వీసా రావాలంటే దాదాపు ఏడాదిన్నర పడుతోందని యూఎస్ విదేశాంగ శాఖ అధికారులు చెప్తున్నారు. న్యూఢిల్లీలోని యూఎస్ కాన్సులేట్‌లో విజిటర్ వీసా కోసం అపాయింట్ మెంట్ కావాలంటే 582 రోజులు ఆగాల్సి వస్తోంది. ఇలాగైతే అమెరికాలో తమవారిని చూడడానికి వెళ్లగలమా అన్న సందేహం కలుగుతోంది. అలాగే స్టూడెంట్ వీసాకు 471 రోజులు వెయిట్ చేయాల్సి వస్తోంది.. ముంబైలోని యూఎస్ కాన్సులేట్‌లో విజిటర్ వీసా అపాయింట్‌మెంట్‌కోసం పట్టే యావరేజ్ వెయిటింగ్ టైమ్517 రోజులు కాగా స్టూడెంట్ వీసాకు 10 రోజులు. విజిటర్ వీసా కోసం హైదరాబాద్‌లోని కాన్సులేట్‌లో యూఎస్ వీసా అపాయింట్‌మెంట్‌కు పట్టే యావరేజ్ వెయిటింగ్ టైమ్ 518 రోజులుకాగా.. స్టూడెంట్ వీసాకు 479 రోజులు. విజిటర్ వీసా కోసం కోల్‌కతాలోని యూఎస్ కాన్సులేట్‌అపాయింట్‌మెంట్‌కు 587 రోజులు కాగా, స్టూడెంట్ వీసాకు 2 రోజులు. చెన్నైలోని అమెరికా కాన్సులేట్‌లో విజిటర్‌వీసా కోసం యావరేజ్‌వెయిట్ టైమ్513 క్యాలెండర్ రోజులు, స్టూడెంట్ వీసాకు 8 రోజులు పట్టనుంది. లాక్‌డౌన్? కారణంగా ప్రపంచవ్యాప్తంగా వీసా సర్వీసులకు ఆటంకం కలిగిందని లిబరేషన్ క్యాటో ఇన్‌స్టిట్యూట్‌లో ఇమిగ్రేషన్ పాలసీ అసోసియేట్ డైరెక్టర్ డేవిడ్ బెయిర్‌తెలిపారు. కొవిడ్ సమయంలో వీసా కార్యకలాపాలు ఆగిపోయాయని, ఇపుడు కొవిడ్ ఆంక్షలను సడలించడంతో పెద్ద ఎత్తున అప్లికేషన్లు వస్తున్నాయని ఆయన చెప్పారు. ఒక్క అమెరికానే కాకుండా యూకే, కెనడా వంటి దేశాలకు కూడా వీసా అప్లికేషన్ ప్రాసెసింగ్‌కు చాలా టైమ్‌పడుతోంది. ఉదాహరణకు యూకేలో వీసా ప్రాసెసింగ్‌టైమ్‌కు నాలుగు నుంచి పది వారాలు పడుతోంది. ఇక జర్మనీ పర్మనెంట్ స్టే వీసాలను తీసుకోవడం ఆపేసింది. షార్ట్‌స్టే వీసాలు, రెసిడెన్స్‌పర్మిట్లకు అప్లికేషన్లను తీసుకోవడం తాత్కాలికంగా నిలిపివేశామని ఈ ఏడాది మే 30న ఇండియాలో డానిష్‌ఎంబసీ ప్రకటించింది. అయితే గత నెల 6న ఈ అప్లికేషన్లను తీసుకోవడం మళ్లీ ప్రారంభించింది. స్పాన్సర్డ్ వర్క్ రూట్స్, స్టూడెంట్ వీసాల పథకం కింద వచ్చే దరఖాస్తుల కోసం స్టార్ట్ ద ప్రయారిటీ వీసా (పీవీ), సూపర్ ప్రయారిటీ వీసా సేవలను యూకే త్వరలోనే పున:ప్రారంభించనుంది. ఈ నేపథ్యంలో వచ్చే కొద్ది వారాల్లో భారీ సంఖ్యలో అప్లికేషన్లు రావొచ్చని, తమ దరఖాస్తులను వీలైనంత త్వరగా అందజేయాలని స్టూడెంట్లకు ఇండియాలోని బ్రిటిష్ హై కమిషన్ సూచించింది. 'యూకేకు వెళ్లేందుకు 15 రోజుల్లోనే చాలా మందికి వీసాలు వస్తున్నాయి. ఇందుకు కరోనా తర్వాత యూకే వీసాలకు విపరీతమైన డిమాండ్, రష్యా-ఉక్రెయిన్-యుద్ధమే ఇందుకు కారణం అని ట్విట్టర్‌లో యూకే హైకమిషనర్ ఎలిస్ చెప్పారు. ఇంటర్నేషనల్ ఫ్లైట్లను మళ్లీ తెరవడంతో విదేశీ పర్యటనకు డిమాండ్ ఏర్పడిందని వీసా ఏజెన్సీ వీఎఫ్ఎస్ గ్లోబల్ ప్రతినిధి ఒకరు చెప్పారు. కొవిడ్ టైమ్‌లో ఇండియాకు తిరిగివచ్చినన స్టూడెంట్లు, వర్కింగ్‌ప్రొఫెషనల్స్ మళ్లీ ఆయా దేశాలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. దీంతో భారీగా వీసా అప్లికేషన్లు వస్తున్నాయి. వీటిని ప్రాసెస్‌చేసేందుకు ఎక్కువ టైమ్‌పడుతోందని తెలిపారు.

# తెలంగాణ విద్యుత్ పథకంపై కేంద్రం కుట్రలు

మొదటిపేజీ తరువాయి..

స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రాల అభివృద్ధిని అడ్డుకోవడం దేశద్రోహం లాంటిదేనని చెప్పారు. విద్యుత్ కొనుగోళ్లలో ఒక్క రూపాయి బిల్లు కూడా పెండింగ్ లేదని తెలిపారు. రాష్ట్రాభివృద్ధిని కేంద్రం అడ్డుకోవాలని చూస్తోందని, పాలనలో కేంద్రం ఫెయిల్ అయిందని, సీఎం కేసీఆర్ పాస్ అవుతున్నారనే బీజేపీ కుట్ర చేస్తోందని ఆరోపించారు. బీజేపీ కుట్రలను ప్రజల్లో ఎండగడతామని జగదీష్‌రెడ్డి తెలిపారు. బహిరంగ మార్కెట్‌లో తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న విద్యుత్ కొనుగోళ్లు, అమ్మకాలపై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించడంపై మంత్రి జగదీష్ రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు మునుగోడు నియోజకవర్గ పరిధిలోని చండూరు పురపాలక సంఘం పరిధిలో శుక్రవారం సాయంత్రం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో విద్యుత్ కోతలు విధించాల్సి వస్తే దానికి ముమ్మాటికీ కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ కొనుగోలు, అమ్మకాలపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కోర్టు నుండి స్పష్టమైన ఆదేశాలు పొందిందని, అయినా కోర్టు తీర్పును ఉల్లంఘించి కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని ఆయన విరుచుకుపడ్డారు. తెలంగాణ రాష్ట్రాన్ని చీకట్లోకి నెట్టేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని అడ్డు పెట్టుకుని బీజేపీ ఈ తరహా కుట్రలకు తెరలేపిందని ఆయన ఆరోపించారు. తద్వారా తెలంగాణ ప్రభుత్వం పేద, బడుగు, బలహీన, దళిత, గిరిజనులకు అందించే సబ్సిడీలు ఎత్తి వేయాలన్నదే బీజేపీ ఎజెండా అని ఆయన విమర్శించారు. విద్యుత్ కొనుగోళ్లు అమ్మకాలు అన్నది పూర్తిగా ఆయా రాష్ట్రాల పరిధిలోనిదని, లేని అధికారంతో రాష్ట్రాల్లో కేంద్రం జోక్యం చేసుకోవడం ఏందంటూ ఆయన విరుచుకుపడ్డారు. కేంద్ర ప్రభుత్వం వాస్తవాలను కప్పిపుచ్చి బకాయిల పేరుతో హక్కులను హరించేందుకే ఈ నిర్ణయం తీసుకుందన్నారు. కేంద్రం చెప్పినట్లుగా తెలంగాణ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా బకాయి పడలేదని మంత్రి



జగదీష్ రెడ్డి స్పష్టం చేశారు. అంతే కాకుండా ఇది పూర్తిగా డిస్కంలకు సప్లై దారులకు మధ్య కుదిరే ఒప్పందం మాత్రమేనని ఆయన తెలిపారు. వారిద్దరి మధ్య తగవులు సంభవిస్తే పరిష్కరిం చేందుకు ఈఆర్‌సీలు లేదంటే కోర్టులు ఉన్నాయన్నారు. 2014కు ముందు, తరువాత విద్యుత్ సరఫరా పరిస్థితి ఏమిటన్నది తెలంగాణా ప్రజలకు సుస్పష్టంగా తెలుసని ఆయన చెప్పారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల నుండే విద్యుత్ సరఫరాను మెరుగు పరచిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని అన్నారు. అనతి కాలంలోనే వ్యవసాయ రంగానికి 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్‌ను అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దక్కిందన్నారు. జాతీయ స్థాయిలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మంచి పేరు రావడం ఇష్టం లేకనే రాజకీయ ప్రేరేపిత నిర్ణయం తీసుకుందన్నారు. యావత్ భారత దేశంలో 24 గంటల విద్యుత్ సరఫరా చేసే రాష్ట్రంగా తెలంగాణ ఖ్యాతి గడించినందునే కేంద్ర ప్రభుత్వం ఈ తరహా ఆటంకాలు కల్పిస్తుందన్నారు. మోడీ సొంత రాష్ట్రంలోనూ ఈ తరహా సరఫరా లేక పోవడంతో పాటు బీజేపీ పాలిత రాష్ట్రాలలో కరెంట్ కోతలు ఉండడడంతో విసిగిపోయిన ప్రజలు ఎక్కడ తిరుగుబాటు చేస్తారోనన్న అనుమానంతోటే ఇటువంటి దుశ్చర్యలకు కేంద్రం పాల్పడుతోందన్నారు. పైగా ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనికత తోటి అన్ని రంగాలకు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తుండడంతో ప్రపంచ వ్యాప్తంగా పారిశ్రామిక వేత్తల చూపు తెలంగాణ వైపు మళ్లడం కుడా కేంద్ర ప్రభుత్వ దుగ్ధకు ఒక కారణంగా కనిపిస్తుందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ అనాలోచిత చర్యతో రాష్ట్ర ప్రజల అభివృద్ధి కుంటు పడే ప్రమాదం ఉందని, అది అక్కడితో ఆగకుండా దేశాభివృద్ధికి నష్టం కలిగించే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి దేశద్రోహ పూరితమైన నిర్ణయం తీసుకున్న బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై న్యాయపరంగా పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు.

నోటీస్ ఇవ్వకుండా పవర్ పర్చేస్ జరపకుండా కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం కరెక్టు కాదని.. బకాయిలు చెల్లింపు చేసినప్పటికీ ఇలా చేయడం దారుణమని ట్రాన్స్ కో, జెన్కో సీఎండీ ప్రభాకర్ రావు వ్యాఖ్యానించారు. రూ. 1, 360 కోట్లు కట్టినా ఇలా చేయడం చాలా బాధాకరమన్నారు. హైకోర్టు స్టే ఉందని.. ఎక్కడైనా విద్యుత్ సరఫరాలో అంతరాయం వస్తే తమకు సహకరించాలని రైతులు, ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నట్లు వెల్లడించారు. దేశ వ్యాప్తంగా విద్యుత్ క్రయ, విక్రయాలు జరిగే ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజీ నుంచి లావాదేవీలు జరుపకుండా రాష్ట్రాలపై కేంద్రం నిషేధం విధించింది. తెలంగాణ, ఏపీలతో పాటు 13 రాష్ట్రాలకు చెందిన 29 విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం)లకు ఈ నిషేధం వర్తిస్తుందని ప్రకటించింది. ఈ క్రమంలో... పవర్ ఎక్స్ఛేంజీపై సీఎం కేసీఆర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో మంత్రి జగదీశ్ రెడ్డితో పాటు విద్యుత్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దీనిపై ట్రాన్స్ కో, జెన్కో సీఎండీ ప్రభాకర్ రావు మీడియాతో మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం నోటీస్ తో 20 మిలియన్ యూనిట్స్ ఇవాళ డ్రా చేయలేకుండా పోయామన్నారు. ప్రజలకు, వినియోగదారులకు సాధ్యమైనంత వరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని సీఎం కేసీఆర్ సూచించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చేయడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో వర్షాలు బాగా పడడంతో జల విద్యుత్ ను పూర్తిస్థాయిలో ఉత్పత్తి చేస్తున్నట్లు, థర్మల్, హైడల్, సోలార్ పవర్ ఉత్పత్తి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఇవాళ 12214 మెగా వాట్ల విద్యుత్ డిమాండ్ వచ్చినా ఎక్కడ కూడా సరఫరాకు అంతరాయం రాకుండా చేశామని చెప్పుకొచ్చారు. ఉదయం, సాయంత్రం ఎక్కువగా రైతులు పంపు సెట్లు ఆన్ చేస్తారని.. ఆ సమయంలో కొంత ఎక్కువ డిమాండ్ వస్తుందన్నారు. త్వరలోనే ఈ సమస్య పరిష్కారం అవుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. అప్పటి వరకు రైతన్నలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# మహాత్మాగాంధీకి అపచారం

వాషింగ్టన్,అగస్టు19: భారత జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని అమెరికాలో ధ్వంసం చేశారు. రెండు వారాల్లో ఇలాంటి సంఘటన జరుగడం ఇది రెండోసారి. న్యూయార్క్ నగరంలో మరోసారి గాంధీ విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేశారు. ఈ నెల 16న ఈ సంఘటన జరిగింది. తెల్లవారుజామున రెండు కార్లలో వచ్చిన ఆరుగురు వక్తులు శ్రీ తులసి మందిర్ వద్ద ఉన్న గాంధీ విగ్రహాన్ని పెద్ద సుత్తితో పగులకొట్టి ధ్వంసం చేశారు. అనంతరం విరిగిన విగ్రహం, అక్కడి రోడ్డుపై విద్వేష పదాలు రాశారు. అక్కడ ఉన్న సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలించారు. 25-30 మధ్య వయసున్న ఆరుగురు వ్యక్తులు గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం వారు అక్కడి నుంచి కార్లలో పారిపోయినట్లు చెప్పారు. నిందితులను గుర్తించి అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు. కాగా, న్యూయార్క్ రిచ్‌మండ్ హిల్స్‌లోని శ్రీ తులసి మందిర్ వద్ద ఉన్న గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేయడం రెండు వారాల్లో ఇది రెండోసారి. ఈ నెల 3న కూడా దుండగులు అక్కడి గాంధీ విగ్రహాన్ని పాక్షికంగా ధ్వంసం చేశారు. తాజాగా ఈ నెల 16న ఆ విగ్రహాన్ని పూర్తిగా నేలమట్టం చేశారు. న్యూయార్క్ రాష్ట్ర అసెంబ్లీ సభ్యురాలు జెన్నిఫర్ రాజ్‌కుమార్ ఈ సంఘటనను ఖండించారు. నేరస్థులను త్వరలో పట్టుకుని చట్టం ప్రకారం శిక్ష విధిస్తామని తెలిపారు. విద్వేష శక్తులను ఓడించడంలో విజయం సాధిస్తామని ట్విట్టర్‌లో పేర్కొన్నారు. మరోవైపు ఈ ఏడాది ఫిబ్రవరిలో న్యూయార్క్‌లోని మాన్‌హట్టన్‌లో మరో గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేశారు. అలాగే ఈ ఏడాది జులై 14న కెనడాలో కూడా మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేశారు. దీనిపై సర్వత్రా నిరసన వ్యక్తమైంది.

# బీజేపీ సభకు అడ్డంకులు సృష్టించే యత్నం

**కాళేశ్వరంలో అవినీతి జరగకుంటే ఎందుకు అడ్డుకుంటారు**

**టీఆర్ఎస్ అవినీతికి పోలీసులు రక్షణ కవచం**

**పోలీసులు, డబ్బుతో మునుగోడులో గెలవాలన్న పన్నాగం**

**కేసీఆర్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే ఈటల రాజేందర్**

హైదరాబాద్,అగస్టు19: సీఎం కేసీఆర్ వైఖరిపై బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఫైర్ అయ్యారు. కాళ్లల్లో కట్టె పెట్టే విధంగా ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ సభకు అడ్డంకులు సృష్టించేందుకే ఆగమేఘాల మీద మునుగోడులో సీఎం సభ ఏర్పాటు చేశారని విమర్శించారు. టీఆర్ఎస్ సర్కారు ఎన్ని ప్రయత్నాలు చేసినా, కేసీఆర్ పార్టీని ఓడించాలని మునుగోడు ప్రజలు నిర్ణయించుకున్నారని ఈటల స్పష్టం చేశారు. ఎంపీలు, ఎమ్మెల్యేల నుంచి జిల్లా పరిషత్ ఛైర్మన్ల వరకు బీజేపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని ఈటల రాజేందర్ చెప్పారు. అవినీతి జరగకుంటే కాళేశ్వరం ప్రాజెక్టు పరిశీలనకు వెళ్లే ఇతర పార్టీల ఎమ్మెల్యేలను ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. పోలీసులు, డబ్బును నమ్ముకుని మునుగోడు ఉప ఎన్నికలో గెలవాలని కేసీఆర్ ప్రయత్నిస్తున్నాడని

ఈటల విమర్శించారు. ఇందులో భాగంగానే వేల కోట్ల రూపాయలను మునుగోడులో డంప్ చేశారని చెప్పారు. టీఆర్ఎస్ ఎంత భయపెట్టినా స్థానిక నేతలు కట్టలు తెంచుకుని కాషాయ కండువా కప్పుకుంటారని చెప్పారు. టీఆర్ఎస్ నేతల అక్రమాలకు పోలీసు అధికారులు సహకరిస్తున్నారని ఈటల ఆరోపించారు. వారి అన్యాయాల లెక్క అప్పజెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు నాణ్యతపై ఇంజనీర్లతో కమిటీ వేయాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం దగ్గర సరైన ప్లాన్ లేనందునే రాష్ట్రంలో కరెంట్ సమస్యలు తలెత్తుతున్నాయని అభిప్రాయపడ్డారు. పాలన విషయంలో సీఎం కేసీఆర్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆరోపించారు. సర్పంచులు, ఎంపీటీసీలను గ్రామాభివృద్ధికి దూరంగా ఉంచుతున్నారని




మండిపడ్డారు. ఘట్‌కేసర్‌లో ఆయన సమక్షంలో రాష్ట్ర స్థానిక సంస్థల అధ్యక్షుడు, మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి 200 మంది అనుచరులతో కలిసి బీజేపీలో చేరారు. రాష్ట్రంలో అవినీతి, కుటుంబపాలనను అంతం చేసేందుకు చాలా మంది బీజేపీలో చేరుతున్నారని ఈటల రాజేందర్ తెలిపారు. కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలు ఇబ్బందులు పడుతున్నాయని మండిపడ్డారు. రుణమాఫీ చేయకుండా రైతులను, పీఆర్సీ, డీఏలు ఇవ్వకుండా ఉద్యోగులను కేసీఆర్ మోసం చేశారని ఈటల విమర్శించారు.

# పీఎం కిసాన్ పథకం గడవు పొడిగింపు

ఈ నెలాఖరు వరకు పొడిగిస్తూ ఆదేశాలు

న్యూఢిల్లీ,అగస్టు19: పీఎం కిసాన్ యోజన లబ్దిదారులకు శుభవార్త. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా అర్హులైన కోట్లాదిమంది రైతులకు 12వ విడత నగదును ప్రధానమంత్రి నరేంద్రమోదీ త్వరలోనే విడుదల చేయనున్నారు. సెప్టెంబరు 1న ఈ నగదును రైతుల ఖాతాల్లో జమచేయనుందని తాజా సమాచారం ద్వారా తెలుస్తోంది. మరోవైపు ఈ-కేవైసీ



అప్‌డేట్ చేసుకొని రైతన్నలకు మరో అవకాశం కల్పిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. పీఎం కిసాన్ ఈ-కేవైసీ అప్‌డేట్ గడువును ఆగస్టు 31వ తేదీ దాకా పొడిగించింది. ఇప్పటివరకు 11 విడతలు నగదు అందుకున్న రైతులు 12వ విడత నగదు పొందాలంటే ఈ-కేవైసీ అప్‌డేట్ తప్పనిసరి. అప్‌డేట్ చేయకపోతే తదుపరి విడత నగదు రైతులకు రాదు. ఈనేపథ్యంలో ఈ ఈ-కేవైసీ అప్‌డేట్ ఎలా చేయాలో తెలుసుకుందాం. పీఎం కిసాన్ నమోదిత అన్నదాతలు ఓటీపీ ఆధారంగా కూడా పీఎం కిసాన్ పోర్టల్లో ఆఫ్‌లైన్లో అప్డేట్ చేసుకోవచ్చు. లేదంటే ఆఫ్‌లైన్‌లో బయోమెట్రిక్ ఆధారంగా కూడా సమీపంలోని సీఎస్సీ కేంద్రాలల్లో అప్డేట్ చేసుకోవచ్చు. దేశంలో అన్ని భూస్వామ్య రైతు కుటుంబాలకు ఈ పథకంలో ఆర్థికఆసరా కల్పిస్తోంది కేంద్రం.తద్వారా రైతులకు వ్యవసాయ,సంబంధిత సామాగ్రి కొనుగోలు ఖర్చులకు సాయం చేస్తుంది. దేశవ్యాప్తంగా వ్యవసాయ భూమి కలిగిన రైతులకు ఏడాదికి 6 వేల రూపాయల చొప్పున అందిస్తుంది. ఈ మొత్తాన్ని విడతకు రూ. 2000 చొప్పున ఏడాదిలో 3 విడతలుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తుంది. అంటే ప్రతి నాలుగు నెలలకోసారన్నమాట. దీనికి సంబంధించి నమోదు గడువు ఇప్పటిదాకా జూలై 31. అయితే ఇప్పటికే ఈ డెడ్‌లైన్‌ను వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ గడువును 3 సార్లు పొడిగించింది.

### ఎన్నికల హామీ మేరకే విడిచిపెట్టారా: కెటిఆర్

హైదరాబాద్,అగస్టు19: బిల్కిస్ బానో కేసు దోషుల విడుదలపై టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ట్విట్టర్ వేదికగా వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఎన్నికల్లో గెలిచేందుకు రాజకీయ పార్టీలు ఎన్నో హామీలు ఇస్తాయి. సాధారణంగా అభివృద్ధి, భద్రత, సంక్షేమంపై హామీలు ఇవ్వడం చూశాం. ఇప్పుడు మహిళలు, చిన్నారులను చంపిన దోషులను విడుదల చేస్తున్నారు. ఇలాంటి ఖైదీల విడుదల, శిక్ష తగ్గింపు ఎప్పటికీ మరిచిపోలేనిదని కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.



తరిగొప్పుల మండలం అబ్దుల్ నాగారం గ్రామంలో కుమ్మరికుంట మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి గ్రామ అభివృద్ధి ప్రదాత అర్జుల సంపత్ రెడ్డి 5,000 రూ.లు ఆర్థిక సహాయం అందజేశారు.

## పెంబర్తి ఉన్నత పాఠశాల విద్యార్థులకు నోటు బుక్స్ పంపిణీ

**జనగామ ఆగస్ట్ 19 (ప్రజామంటలు):** నిట్ ఇంజనీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థుల



అసోసియేషన్ ఆధ్వర్యంలో పెంబర్తి ఉన్నత పాఠశాలలోని 250 మంది విద్యార్థులకు 750 నోటు బుక్స్ పంపిణీ చేశారు. నిట్ ఆలుమ్నీ అసోసియేషన్ అధ్యక్షులు, పెంబర్తి పాఠశాల పూర్వ విద్యార్థి, స్టేషన్ ఘన్‌పూర్ పంచాయతీరాజ్ ఇంజనీర్ చంద్రగిరి శ్రీనివాస్ సౌజన్యంతో నోటు పుస్తకాలు వితరణ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాల పూర్వవిద్యార్థినైన తాను ఉత్తమ చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదిగి ఈ పాఠశాల ఋణం తీర్చుకునే అవకాశం కల్గినందులకు అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. భవిష్యత్తులో నిరంతరంగా శక్తి మేరకు పాఠశాలకు చేయూతనిస్తా నన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు అర్జున్ కుమార్, ఎంపిటిసి మూల రవి, జరసం అధ్యక్షులు అయిలా సోమనర్సింహా చారి, ఉపాధ్యాయులు వేంకటేశ్వర రావు, ఉమారాణి పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీర్వాదం జిల్లా ప్రజలపై ఉండాలి

**జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ**

**జగిత్యాల ఆగస్ట్ 19 (ప్రజామంటలు):** స్వయంభూగ వెలిసిన లోకమాత పోచమ్మతల్లి



ఆశీర్వాదం జగిత్యాల జిల్లా ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలని జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ కోరారు. జగిత్యాల పురానిపేటలో వెలిసిన లోకమాత పోచమ్మ తల్లి 60 వ వార్షికోత్సవ సందర్భంగా జగిత్యాల ఆర్డీఓ మాధురి, సీనియర్ జర్నలిస్ట్ రంగారావు, ఆలయ కమిటి సభ్యులతో కలిసి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అరుణశ్రీ మాట్లాడుతూ అమ్మదయ ఉంటే అన్నీ ఉన్నట్టేనని పేర్కొన్నారు. మహిమాన్వితమైన దేవత పోచమ్మతల్లి అని, అమ్మవారి ఆశీస్సులతో జిల్లా వాసులంతా సుఖ సంతోషాలతో ఉండాలని పోచమ్మ తల్లిని అరుణశ్రీ వేడుకున్నారు.

## ఫోటో గ్రఫీ దినోత్సవ వేడుకలు

**గొల్లపల్లి ఆగస్ట్ 19 (ప్రజామంటలు):** 183 వ ప్రపంచ ఫోటో గ్రఫీ దినోత్సవ



సందర్భంగా గొల్లపెల్లి మండల కేంద్రం లోని ఫోటో వీడియో అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా ప్రెసిడెంట్ సజ్జనపు జనార్ధన్ మాట్లాడుతూ.... సృష్టికి ప్రతిసృష్టి మరుపు రాని ఎన్నో సన్నివేశాలు మనిషి మనసు కు మరిచిన మళ్ళీ చిరస్మరణీయంగా గుర్తుకు తెచ్చేది ఈ ఫోటోగ్రఫీ రంగంఅని ఈరంగాన్ని ప్రభుత్వం గుర్తించి ఫోటోగ్రాఫర్స్ ని ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పలు ఫోటో గ్రాఫర్లు రాము ప్రసాదు, శ్రీకాంతు, లక్ష్మీనారాయణ, గంగాధర్ పాల్గొన్నారు.

## పాడి పరిశ్రమను అభివృద్ధి వైపు నడిపించండి

**చిల్పూర్ ఆగస్ట్ 19 (ప్రజామంటలు):** విజయా డైరీ స్టేషన్ ఘనపురు సొసైటీ అధ్యక్షులు సాదం రమేష్ ఆధ్వర్యంలో మండలం లోని పత్తెపూర్ గ్రామంలో విజయ డైరి పాడి రైతులతో జిల్లా డ్యూపిటి డైరెక్టర్ ధన్ రాజ్ మాట్లాడుతూ.... గ్రామాలలో వ్యవసాయంతో పాటు రోజు వారి రాబడి పాడి పరిశ్రమ అత్యావసరాలకు



ఎంతగానో ఉపయోగపడుతయి ఆవులు గేదెలతో పెంపకం ద్వార వ్యవసాయంకు ఎరువులుగా వాటి యొక్క పెడను వాడుకొని ఏంతగానో అభివృద్ధి చెందాడానికి రైతులకు ఉపయోగంగా ఉంటుంది. అందుకే ప్రతి రైతు ఇంటికో రెండు పాడి పశు వులను పెంచాలని అన్నారు. డైరికి పాలుపోసీన వారికీ ప్రభుత్వం నుండి అనేక రకాల సబ్సిడీ లు వర్తిస్తుంది. ఇప్పుడు ఐడిబిఐ బ్యాంక్ ద్వారా లోన్ సౌకర్యం కల్పిస్తునము కావున అందరు స్వాధీనియోగం చేసుకోవాలని గ్రామ రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ మేనేజర్ లింగారెడ్డి, సూపర్ వేజర్ హన్మంత్, వేంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

## అనాధ శరణాలయాలలో, వృద్ధాశ్రమాల్లో, ఆసుపత్రులలో, జైళ్ళలో పండ్లు, స్వీట్లు పంపిణి

- **వజ్రోత్సవాలలో భాగంగా ఆశ్రమాలలో ఒంటరిగా ఉన్నవారికి మేము ఉన్నాం అంటున్న ప్రభుత్వం**
- **జిల్లా కలెక్టర్ జి. రవి**

**జగిత్యాల ఆగస్ట్ 19 (ప్రజామంటలు):** 75 స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా నేడు అనాధ శరణాలయాలలో, వృద్ధాశ్రమాల్లో, ఆసుపత్రులలో, జైళ్ళలో పండ్లు, స్వీట్లు పంపిణి చేసినట్లు జిల్లా కలెక్టర్ జి. రవి తెలిపారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో 75 స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా శివ గాయత్రీ ఆశ్రమంలో పండ్లు, స్వీట్లు పంపిణి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆశ్రమాలలో ఒంటరిగా జీవించే వారికి మేము ఉన్నాం అంటూ భరోసా కల్పించడానికి ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టడం చాలా సంతోషమని కలెక్టర్ తెలిపారు. చాలా చక్కటి ఆహ్లాద వాతావరణంలో ఈ ఆశ్రమాన్ని నిర్వహిస్తున్నందుకు నిర్వాహకులను జిల్లా కలెక్టర్ అభినందించారు. జిల్లాలో మంత్రి సూచనల మేరకు వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్, వృద్దశ్రమాలు నిర్మించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం నిర్మిస్తున్నప్పటికి ప్రైవేట్ ఆర్గనైజర్స్ ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పిల్లలు, బంధువులు ఉండి చూసుకున్నట్లయితే నే ఇలాంటి ఆశ్రమాలలోకి రాకుండా ఉండటం జీవితం సార్థకత అవుతుందని కలెక్టర్ అన్నారు. అర్హులైన వారికీ వృద్ధాప్య పింఛన్, ప్రభుత్వం తరపున బెనిఫిట్స్ ఇప్పించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత మాట్లాడుతూ.... రాష్ట్ర ముఖ్యమంత్రి మేము ఉన్నాం అంటూ ఆశ్రమాల్లో నివసించే వారికి ధైర్యం నింపి, భరోసా కల్పించి తెలంగాణ ప్రభుత్వం ఆదుకుంటుందని ఈ పండ్లు, స్వీట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారని ఆమె తెలిపారు. 75 స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా అందరిని భాగస్వామ్యం చేసి పండ్లు, స్వీట్లు పంపిణి కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషమని ఆమె తెలిపారు. ఆశ్రమాల్లో



నివసించే వారు ఒక్కొక్కరికి ఒక్క బాధ ఉంది చెప్పి వారి గురించి వివరించారని వారందికి మేము ఉన్నాం అంటూ మేమందరం ఇక్కడికి రావడం జరిగిందని ఎవరు కూడా బాధపడవద్దని ఒక కుటుంబంలో అయితే 4గురు లేదా 5గురు మాత్రమే ఉంటారని, కాని ఇక్కడ 12 ఒక కుటుంబం లాగా కలిసి మెలసి నివసిస్తున్నారని ఆమె వివరించారు. పుట్టినప్పటి నుండి ఎవరైనా వృద్ధాప్యం కు రావాల్సిందే అని తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని, ఒక వేళ ఎవరు లేనట్లయితే ప్రభుత్వం అన్ని తానై ఆదుకుంటుందని ఆమె తెలిపారు. వయో వృద్ధుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చట్టం తీసుకువచ్చిందని దానికోసమే అధికారులు కృషి చేస్తున్నారని వారికీ కావలసిన సదుపాయాలను ప్రభుత్వం అందిస్తుందని టమే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి. రాజేంద్ర ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ స్వరూప రాణి, జెడ్పి సీ.ఇ.ఓ. రామానుజా చార్యులు, జిల్లా సంక్షేమ అధికారి నరేష్, ఎం.పి.డి.ఓ, స్థానిక కౌన్సిలర్ లత శంకర్, మండల పార్టీ సెక్రటరి ఆనంద్ రావు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర నేతకు అడుగడుగున ఘన స్వాగతం

**బండి యాత్రతో సందడే సందడి**

**రఘునాథపల్లి అగస్టు 19 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్ర కు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. శుక్రవారం ఉద్యమాల పురుడుగడ్డ పూసిన రఘునాథపల్లి మండలంలో రామచంద్రపురం లక్ష్మి తండా, మాదారం గ్రామాల్లో యాత్ర కొనసాగడంతో బిజెపి నేతలతో కార్యకర్తలతో సందడి సందడి నెలకొంది పోలీసులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి అంచనా సంఘాలు జరగకుండా ముందస్తు పెద్ద ఎత్తున భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు రఘుచందర్ నేపథ్యంలోసీఐ వినయ్ కుమార్ శ్రీనివాస్ రెడ్డి తో పాటు పలువురు పోలీస్ సిబ్బంది ఎస్సైలు 200 మంది పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడు పోలీసులు ఇంటెలిజెన్స్ వారు సమాచారాన్ని సేకరిస్తూ స్పెషల్ పార్టీ పోలీసులతో తనిఖీలు చేపట్టారు. వరంగల్ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి పర్యవేక్షణలో క్షణక్షణం ఏ విధంగా జరుగుతుంది అని అడిగి తెలుసుకుంటున్నారు. రాష్ట్ర జిల్లా నాయకులు బిజెపి నేతలు రావడంతో రెండు కిలోమీటర్ల మేరకు యాత్ర పొడుగున



జరిగింది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజీవ్ కార్యకర్తలు భరోసా ఇస్తూ నేను మీకు అండగా ఉంటానని పాదయాత్ర కొనసాగించారు. బిజెపి రాష్ట్ర నాయకులు మాదాసి వెంకటేష్, బొల్లెపల్లి సుభాష్, కేఎల్ రెడ్డి జనగామ జిల్లా అధ్యక్షులు దశమంత రెడ్డి, మహిళా నాయకురాలు గాడిపెల్లి ప్రేమలత రెడ్డి తో పాటు రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీకి జెఎస్ఆర్ రాజీనామా

**తన ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటన**

**21న మునుగోడు లో జరిగే బహిరంగ సభలో బీజేపీ లో చేరిక**

**హుస్నాబాద్ ఆగస్ట్ 19 (ప్రజామంటలు):** వృక్ష ప్రసాద దాత హుస్నాబాద్ స్థానికులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ శాశ్వత సభ్యత్వానికి రాజీనామా చేశారు. అనంతరం తిరుమల గార్డెన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఆశయాలు అయిన నీళ్లు నిధులు నియామకాలు వస్తాయని ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని గత ఎన్నికలలో టీఆర్ఎస్ వైపు ప్రజలు మొగ్గు చూపారు. అయితే ప్రజల ఆశయాలు వారి నమ్మకాన్ని వమ్ము చేస్తూ అధికారంలోకి వచ్చిన కెసిఆర్ 8 సంవత్సరాలలో కనీసం సచివాలయానికి వెళ్లకుండా దొరల పాలన సాగిస్తున్నారు మిగిలిన టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ నాయకులు వారికి వంత పాడుతున్నారు. సింగాపురం నుండి వచ్చిన స్థానికేతరుడైన హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ బాబు ఈ ప్రాంతం పై సవతితల్లి ప్రేమను కనబరుస్తున్నారు అని అన్నారు. ఎమ్మెల్యే చేతగానితనం అసమర్థత వల్ల ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని విచారం వ్యక్తం చేశారు. నియోజకవర్గానికి ఆనుకొని ఉన్న సిద్దిపేట్,హుజురాబాద్ నియోజకవర్గాలు ఎంతో అభివృద్ధి చెందాయని ఇక్కడ ఎటువంటి అభివృద్ధి లేకపోవడం ఎమ్మెల్యే చేతగానితనం, అసమర్థత కాదా అని అన్నారు. 2004 నుండి టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తగా పార్టీ ఆదేశాల మేరకు పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొన్నానని , ఏనాడూ పదవులను అషించలేదని కానీ 2014 సంవత్సరంలో టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని శాశ్వత సమస్యలు పరిష్కారమై ప్రజలు సంతోషంగా వుంటారని భావించానని తెలిపారు. కానీ దానికి భిన్నంగా కేవలం ప్రజాప్రతినిధులు వారి అనుచరులు మాత్రమే బాగుపడ్డారని దీని వల్ల సామాన్యులకు ఒరిగిందేమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అనుచరులు మరియు వారి అడుగులకు మడుగులొత్తే వాళ్ళు మాత్రమే రాజకీయంగా ఆర్థికంగా లబ్ధి పొందారని ఉద్యమకారులకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. 8 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉన్న అన్ని గ్రామాల పేర్లు తెలుసుకోలేకపోవడం, గ్రామాల



సమస్యలు గుర్తించడంలో విఫలం కావడం, కనీసం ముఖ్య నాయకులను పేరుపెట్టి పలకరించే పరిస్థితిలో లేకపోవడం చాలా విచారకరం అని అన్నారు. ఎమ్మెల్యే వివిధ గ్రామాలను పర్యటిస్తూ కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేస్తూ అదే అభివృద్ధి అనే భ్రమలో ఉన్నారని అన్నారు. ఇటీవల జరిగిన జిల్లాల పునర్విభజనలో నియోజకవర్గాన్ని మూడు ముక్కలు చేసి కనీస అవగాహన లేకుండా గ్రామాలను ఇష్టం వచ్చినట్లు విభజించి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. బిజెపి ప్రభుత్వం చేపడుతున్న ప్రజాకర్షక పథకాలకు ఆకర్షితుడినై హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం బిజెపి పార్టీలో చేరుతున్నానని పార్టీలో అన్ని వర్గాలను కలుపుకుని పని చేస్తానని ప్రధాని నరేంద్ర మోడీ అమిత్ షా జేపీ నడ్డా మరియు రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, ఈటెల రాజేందర్ ల ఆధ్వర్యంలో పార్టీని బలోపేతం చేసి రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి తీసుకురావడానికి సైనికుడిగా పని చేస్తానని దీనికి ప్రజల అందరి ఆశీర్వాదం ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గంలోని పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## "శ్రీ కృష్ణాష్టమి"

దేవకీ వసుదేవులకు "అష్టమగర్భాన"అష్టకష్టాలకోర్చి!
అష్టమి నాటి అర్ధరాత్రి చెరసాలలో జనించి, జీవితమంటే,
భవబంధాల చెరసాల అని చెప్పకనే చెప్పిన ఓ చిన్నికృష్ణా!
నందయశోదల ఇంట అతిగారాభంగ పెరిగి,
గోవర్ధన గిరినెత్తి ఇంద్రుని గర్వమణచిన గోపాలా!
వెన్నుతిన్నను, మన్నుతిన్నను, రేపల్లె లోని గోపికలను
ఆనందిపజేసేందుకేనా?
వస్త్రచోరుడవైనా నవనీతచోరుడవైనా నీకేచెల్లును
నల్లనయ్యా!
మన్నుతిన్నావనీ మందలించిన యశోదకు ముఖమున ,
బ్రహ్మాండములను జూపిబాపురేఅనిపించిన "బృందావన
కృష్ణా!
విషపు పాలివ్వ వచ్చిన పూతన ఆయువుపట్టును పీల్చి
ప్రాణాలను ఆవిరిచేసిన అగ్రపూజ్యా!
సాందీపమహర్షి దగ్గర సాంగోపాంగముగా సకల విద్యలు
నేర్చిన "సవ్యసాచిమిత్ర"!
ఆప్తమిత్రుడైన కుచేలునియొక్క అటుకులను అమృత
తుల్యంగా ఆరగించి ,
అష్టైశ్వర్యాలిచ్చి ఆదుకొన్న ఆపద్భాంధవా!
మల్లెల్లాంటి సుకుమారమైన వేళ్లతో పిడిగుద్దులు గుద్ది ,
మల్లవీరులను మట్టి కరిపించిన మాధవా!
కంసకంఠంపై కొదమ సింహంవలే దుమికి ,
పీచమణచిన పురుషోత్తమా!
చీరకొంగు చింపి కట్టినంతనే ద్రౌపదికి ,



వస్త్ర పరంపరలిచ్చి
మానాన్ని కాపాడిన
మానసచోరా!
యుద్ధవిముఖుడైన
అర్జునునికి ,
"భగవద్గీత"భోధించి
కార్యోన్ముఖుని చేసిన
వేదవేద్యా!
ఆయుధం పట్టను
కేవలం రథసారథ్యమేననుచు ,
కురుక్షేత్ర యుద్ధాన్ని ఒంటిచేత్తో నడిపి ,
విజయం చేకూర్చిన విజయసారథీ!
ఆవేణుగానలోలుని మధురగాన వర్షంలో గోపికలే కాకుండా
సకల జీవరాశి యైన పశుపక్షాదుల సహిత ,
ప్రకృతి అంతా ఆనందతాండవం చేసినవే!
ధర్మరక్షణే ధ్యేయంగా "సంభవామి యుగేయుగే"అన్నట్లుగా
ప్రతి గృహములోనికి బాలకృష్ణున్ని ఆహ్వానిస్తున్నట్లు ,
పాదముద్రికలనే మార్గాలుగా చేసి ,
పిలుస్తున్నారు "రారా కృష్ణయ్యా"అనుచు భక్తిప్రపత్తులతో!!

**"కృష్ణం వందే జగద్గురుం"**
**గుండి శ్రీనివాస్ శర్మ, ధర్మపురి. 9848986730**

## గొల్లపల్లి మండల అంగన్వాడీ కేంద్రాలలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

**గొల్లపల్లి ఆగస్ట్ 19 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలం లోని అంగన్వాడీ





కేంద్రాలలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు జరుపుకోవడం జరిగినది. పిల్లలను గోపిక వేషధారణ, కృషుడి వేషధారణ ఫాన్సీ డ్రెస్ లు వేయడం జరిగినది. పిల్లలకు పండగల యొక్క ప్రాముఖ్యత శ్రీ కృష్ణ జన్మాష్టమి పండగ యొక్క ప్రాధాన్యత ప్రత్యక్షం గా పిల్లలను రెడీ చేసి చూపించడం జరిగినది తల్లిదండ్రులు పిల్లల వేషధారణ చూసి చాలా ఆనందం వ్యక్తం చేసినరు ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్, మమత, తల్లులు, పిల్లలు, అంగన్వాడీ టీచర్స్ హరిప్రియ, ఉమారాణి, సరోజన, అనంతలక్ష్మి పాల్గొన్నారు.

## చేనేత పై విధిస్తున్న జి.ఎస్.టిని రద్దు చేయండి

**బండి సంజయ్ కి వినతిపత్రం**

**జనగామ ఆగస్ట్ 19 (ప్రజామంటలు):** ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా వీవర్స్



కాలనీకి వచ్చిన తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కు వీవర్స్ కాలనీకి చెందిన చేనేత కార్మికులు, సంఘ నాయకులు కేంద్ర ప్రభుత్వం చేనేత పై విధిస్తున్న జి.ఎస్.టి. ని పూర్తిగా రద్దు చేయడానికి చేనేతకు పార్లమెంట్ బడ్జెట్ లో ప్రత్యేక నిధులు కేటాయించి చేనేత కార్మికులకు చెందే విధంగా కృషి చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు, నాయకులు ఎనగందుల కృష్ణ బిట్ల శంకర్, ఎనగందుల బాలస్వామి, చిదురాల గణేష్, బేతి వెంకటేశ్వర్లు, దుస్సా అంజమ్మ, బాలినే శ్రీలత, ఎనగందుల లావణ్య, పాశికంటి చందు, కుందారపు గణేష్, బిర్రు శ్రీను, బొంతపెల్లి వెంకటేశ్వర్లు వీవర్స్ కాలనికి చెందిన చేనేత కార్మికులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## హిమ్మత్ రావు పేట్ గ్రామంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

**కొడిమ్యాల ఆగస్టు 19 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండలం లోని హిమ్మత్ రావు పెట్ గ్రామం లో సర్పంచ్ పునుగోటి కృష్ణారావు ఆధ్వర్యంలో గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమం లో చిన్నారులు శ్రీ కృష్ణ, గోపికల వేషధారణలో అలరించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతు దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం శ్రీ కృష్ణ



భగవానుడు భువిపై అవతరించిన పర్వదినం శ్రీ కృష్ణాష్టమి అని అందరి జీవితాల్లో అడ్డంకులు తొలగించి సుఖ సంతోషాలు నింపాలని కోరుకుంటూ ప్రజలందరికీ శ్రీ కృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపి బహుమతుల ను అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది రాజమణి, సుశీల ఆరోగ్య సిబ్బంది రాజశ్రీ, పద్మా అంగన్వాడీ పిల్లలు వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.



జనగామ జిల్లా కేంద్రంలో మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేవిక మనోజ్ పుట్టిన రోజు సందర్భంగా శామీర్ పేట (అతిధి ఆశ్రమంలో) అన్నదానం, ఫ్రూట్స్ పంపిణీ. పాల్గొన్న జెఎసి కన్వీనర్ మంగళపల్లి రాజు, మేము సైతం ఫౌండేషన్ అధ్యక్షుడు తుంగ కౌశిక్, వర్కింగ్ ప్రెసిడెంట్ గన్ను కార్తీక్, ఉపాధ్యక్షుడు ఆసర్ల సుభాష్, కార్తీక్, ప్రవీణ్, అజయ్.



శ్రీ కృష్ణాష్టమి జన్మదినం సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలోని నవభారత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు కృష్ణుడు మరియు గోపికల వేషధారణలో అలరించారు.



మల్యాల మండలం లోని కేరళ పబ్లిక్ స్కూల్ లో కృష్ణాష్టమి వేడుకలు



భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో గొల్లపల్లి ఆదర్శ పాఠశాల గొల్లపల్లిలో ముగ్గుల పోటీలు. పాల్గొన్న పాఠశాల ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్ తో పాటుగా వైస్ ప్రిన్సిపాల్ కొంతం నగేష్ , ఉపాధ్యాయురాళ్ళు గంప సంధ్య, కెసగాని రమాదేవి, హరిప్రియ, సంధ్య, అన్నపూర్ణ



రఘునాథపల్లిలో తెరాస రాష్ట్ర నేత, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ మంద సాయిలు తనయుడు మంద రమేష్ జన్మదిన వేడుకలు



గొల్లపల్లి లో స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీపీ నక్క శంకరయ్య అధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ. పాల్గొన్న వైస్ ఎంపీపీ ఆవుల సత్యం డిఎల్పిఓ కనకదుర్గ, ఎంపిడిఓ జనార్ధన్, ఎంపీఓ సురేష్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లవన్ కుమార్



75 ఏండ్ల స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకొని సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో వైద్యాధికారులు ఆసుపత్రిలోని పేషంట్లకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే మెయిన్ బిల్డింగ్ ఎదురుగా రంగవల్లికలను వేశారు. పాల్గొన్న డీఎంఈ డా. కె. రమేశ్ రెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాజారావు, టీజీజీడీఏ ప్రెసిడెంట్ ప్రొ. ఎస్. రాజేశ్వర్ రావు, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది



కథలాపూర్ మండలం పెగ్గెర్ల గ్రామంలో కృషాష్టమి వేడుకలు. పాల్గొన్న సర్పంచ్ జివిడి ప్రతాప్ రెడ్డి, పుండ భూమన్న, బచ్చు కిషన్, గంగాధర్, పిల్లలు, గ్రామస్థులు



ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో శ్రీ ప్రబోధానంద యోగీశ్వరులు వారి దివ్య ఆశీస్సులతో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాల్గొన్న సర్పంచ్ సామ మూర్తి గౌడ్, ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక సభ్యులు బాణాల రవీందర్ రెడ్డి, శ్రీరామోజు సతీష్ చారి, రమేష్ చారి, దాసరి గోపి కృష్ణ, వంశీకృష్ణ, కండే కుమారస్వామి, మహిళలు



జగిత్యాల మండలం తిప్పన్నపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు. చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణతో అలరించారు. పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు సరంజామా, అయిత అనిత, శ్యాంసుందర్, సునీల్, శేఖర్, పుష్పలత, శోభారాణి, తల్లిదండ్రులు

# దళిత చిన్నారి ఇంద్రకుమార్ మేగ్వాల్ హత్య

- స్వాతంత్ర్య వజ్రోత్సవాల మీద నెత్తుటి మరక
- 23న జాతీయ స్థాయిలో విద్యాసంస్థల బంద్
- ఎం.ఎస్.ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ

**జనగామ ఆగస్ట్ 19 (ప్రజామంటలు):** కులం గురించి తెలిసే వయస్సు కూడా లేని దళిత చిన్నారి ఇంద్ర కుమార్ మేగ్వాల్ హత్య 75 ఏండ్ల స్వాతంత్ర్య వజ్రోత్సవాల మీద నెత్తుటి మరకగా మిగిలిందని,దేశంలోని కుల ఆధిపత్యం, అస్పృశ్యత అమాయక దళిత బాలుడి ప్రాణాలను బలి తీసుకుందని కుల రక్కసి కోరలకు తొమ్మిదేండ్ల పసి బాలుడు హత్యకు గురవ్వడం దేశానికి సిగ్గు చేటని ఎం.ఎస్.ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ అన్నారు. రాజస్థాన్ లో దళిత బాలుడు ఇంద్ర కుమార్ మేగ్వాల్ హత్యను నిరసిస్తూ జనగామ జిల్లా కేంద్రంలో స్థానిక ఎస్.ఆర్.ఆర్. డిగ్రీ కళాశాలలో విద్యార్థి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశానికి ఎమ్మార్పీఎస్ జిల్లా కో-కన్వీనర్ ఇనుముల అనిల్ మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 75 ఏండ్ల స్వాతంత్ర్యం దళితుల మీద వివక్షతను, అస్పృశ్యతను, అంటారనితనాన్ని తొలగించలేకపోయిందని అన్నారు. ఇందుకు 75 ఏండ్లుగా దేశాన్ని పాలించిన పరిపాలకుల స్వార్థం, కులతత్వం, అసమర్థతనే ప్రధాన కారణమని అన్నారు. కుండలోని నీళ్లు తాగే స్వేచ్ఛలేని స్వాతంత్ర్యం ఎవరి కోసం వచ్చినట్లు అని అన్నారు. రాజ్యాంగంలో అంటరానితనాన్ని నిర్మూలిస్తూ పొందుపరిచిన చట్టాలను పకడ్బందీగా అమలు చేయకపోవడం వల్లే దళితుల మీద హత్యలు అత్యాచారాలు అకృత్యాలు పెరిపోతున్నాయని మండిపడ్డారు. దళితుల మీద దాడులకు పాల్పడే నిందితులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అండగా ఉంటున్నందుకే స్వేచ్ఛగా హత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. బాలుడి హత్యపై ప్రధానమంత్రి మౌనం వహిస్తూ దళితుల ఆత్మాభిమానాన్ని దెబ్బ తీస్తున్నాడని అన్నారు. స్వాతంత్ర్య వజ్రోత్సవ ప్రసంగంలో దళిత చిన్నారి మృతిని ప్రస్తావించకపోవడం కనీసం విచారం వ్యక్తం చేయకపోవడం దారుణమని మండిపడ్డారు. వచ్చే 25 ఏండ్ల భారత ప్రయాణానికి సంబంధించి 5 అంశాలను ప్రస్తావించిన ప్రధానమంత్రి ఆ 5 అంశాల్లో సామాజిక సమానత్వం కుల నిర్మూలన లేకపోవడం మనువాదానికి నిదర్శనమని అన్నారు. ఇంద్ర కుమార్ మేగ్వాల్ ను హత్య చేసిన వారిని జీవిత కాలం జైలులో నిర్బంధించాలని డిమాండ్ చేశారు. కుల వివక్షత నిర్మూలన కోసం, సాంఘిక సమానత్వం కోసం కేంద్ర ప్రభుత్వం కార్యాచరణ ప్రకటించాలని అన్నారు.మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దళితులకు వ్యతిరేక ప్రభుత్వమని, దళితులు హత్యలకు గురైతే



కేంద్ర ప్రభుత్వానికి ఏమి పట్టింపు ఉండదని ఇంద్ర మేగ్వాల్ హత్యతో మరోసారి రుజువు అయిందని అన్నారు. విద్యార్థి సంఘాల భాద్యులు మాట్లాడుతూ.... కుల మతాలకు తావులేని విద్యావ్యవస్థలో టీచరే క్రూరంగా కులం పేర హత్య చేయడం దేశానికి మాయని మచ్చ అని, మందకృష్ణ మాదిగ ఇచ్చిన ఉద్యమ కార్యాచరణలో విద్యార్థి సంఘాల మంతా భాగస్వామ్యం అయ్యి విజయవంతం చేస్తామని ఇంద్ర మేగ్వాల్ కు న్యాయం జరిగేలా సామాజిక అసమానతలు పోయేలా ఎం.ఎస్.ఎఫ్ తో కలిసి ఐక్య పోరాటాలు చేస్తామని ప్రకటన చేశారు. హత్య మీద ప్రధాన మంత్రి మౌనాన్ని నిరసిస్తూ ఈ నెల 20 న జాతీయ స్థాయిలో అన్ని యూనివర్సిటీలలో నిరసన ప్రదర్శనలు పెద్ద చేపడుతామని, ఈ నెల 21 న అన్ని ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ సంక్షేమ హాస్టళ్లలో విద్యాసంస్థల్లో ఇంద్ర మెగ్వాల్ కు నివాళులు అర్పిస్తామని ఈ నెల 22 న అన్ని జిల్లా కేంద్రాల్లో వందలాది మంది విద్యార్థులతో నల్ల జెండాలతో నిరసన ర్యాలీలు చేపడతామని, అన్ని మండల, గ్రామాల్లో నిరసనలు కొవ్వొత్తుల నివాళ్ళు చేస్తామని,ఈ నెల 23 న జాతీయ స్థాయిలో కేజీ నుంచి పీజీ వరకు విద్యా సంస్థల బంద్ ను పెద్ద ఎత్తున చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి జె.ఎ.సి. నాయకులు మహ్మద్ అన్వర్, జనగామ జిల్లా జె.ఎ.సి కన్వీనర్ మంగళంపల్లి రాజు, ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ధర్మభిక్షం, దండిగ సందీప్, టీజీవిపి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గన్ను కార్తీక్, తుంగ కౌశిక్, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పైసా రాజశేఖర్ మాదిగ, టి.జి.ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గణేష్ నాయక్, ఎన్.ఎస్.యూ.ఐ. రాజేష్, మైనార్టీ నాయకులు సయ్యద్ ఎజాజ్, మంచినీళ్ల రాజేందర్ మాల, ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్.ఎఫ్. నేతలు అంతగళ్ల మధు మాదిగ, రాజు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యంతో రోడ్డు ప్రమాదాలు

**కోహెడ ఆగస్టు 19 (ప్రజామంటలు):** ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం,పోలీస్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం మూలంగా మూల మలుపుల వద్ద స్పిడ్ బ్రేకర్ లేక పోవడం మూలంగా తరుచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఎఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జనగాం రాజు కుమార్ ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం సముద్రాల క్రాస్ రోడ్డు వద్ద గంటపాటు రాస్తారోకో చేపట్టారు. ఈ నెల 17 బుధవారం మధ్యాహ్నం కోహెడ మండలం పెద్ద సముద్రాల క్రాస్ దాటిన తర్వాత కల్వర్టు మూల మలుపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో బత్తులవానిపల్లెకు చెందిన ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారని గతంలో కురిసిన వర్షలకు రొడ్లు గుంతలుగా ఏర్పాడి, హుస్నాబాద్ నుండి సిద్దిపేట, కరీంనగర్, హుజురాబాద్, హన్మకొండ స్టేషన్ జనగాం రొడ్డుల్లో స్పిడ్ బ్రేకర్ లు లేకపోవడం వల్ల తరుచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రమాదాల నివారణకు ఆర్, అండ్ బి, పోలీస్ అధికారులు అవసరమైన ప్రతి చోటా స్పిడ్ బ్రేకర్ లు వెంటనే ఏర్పాటు



చేయాలని జనగాం రాజు కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ కోహెడ మండల నాయకులు మౌటం సురేష్, సొమ బాలరాజు, ఎండి సుబాని సుంకే బాలయ్య, దొంత రాజయ్య, ఖాత లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్కెఎల్ ఎన్ రావు బిఈడి చాత్రోపాధ్యాయుల ఫలితాల ప్రభంజనం

**జగిత్యాల ఆగస్ట్ 19 (ప్రజామంటలు):** శాతవాహన యూనివర్సిటీ బీఈడీ థర్డ్ సేమ్ మరియు ఫస్ట్ సేమ్ ఫలితాలు







ప్రకటించగా జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన ఎస్ కె ఎల్ ఎన్ రావు బి ఈడి కళాశాల ఛాత్రోపాధ్యాయులు ఉత్తమ ఫలితాలు సాధించారు థర్డ్ సేమ్ ఫలితాలలో 99% ఉత్తీర్ణత సాధించారు. వీరిలో ప్రథమ ర్యాంకు కే. నాగరాజు ద్వితీయ రాంకు పి. వందన, థర్డ్ ర్యాంకు శ్రీవిద్య, ఫస్ట్ సెమ్ ఫలితాలలో 94% ఉత్తీర్ణత శాతం సాధించారు. వీరిలో ప్రథమ ర్యాంకు ఈ. జయవ్వ, ద్వితీయ ర్యాంకు ఎస్. ప్రతిభ, తృతీయ ర్యాంకు కృష్ణవేణి కైవసం చేసుకోగా కళాశాల కరస్పాండెంట్ ఎంవి నరసింహారెడ్డి వారిని అభినందించారు. ప్రిన్సిపల్ హర ఓం ప్రసాద్, వేణు గోపాల్ తిరుపతి, అశోక్ దామోదర్ రావు, రవీందర్, సాహితీ, వనిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా పిల్లలకి స్వీట్స్

**జనగామ ఆగస్ట్ 19 (ప్రజామంటలు):** జనగామ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలసదనం చిల్డ్రన్ హోమ్ ఫర్ గర్ల్స్ ని స్వతంత్ర



భారత వజ్రోత్సవాల సందర్భంగా పిల్లలకి జిల్లా కలెక్టర్ సి.హెచ్. శివలింగయ్య ఫ్రూట్స్ , స్వీట్స్ డిస్ట్రిబ్యూషన్ చేశారు. అనంతరం పిల్లల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలు చేసిన డ్యాన్స్ తిలకించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని శ్రీమతి జయంతి, డిఎం అండ్ హెచ్ఓ మహేందర్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి రవికాంత్, చిల్డ్రన్ హోమ్ సూపరింటెండెంట్ వేరోనిక, సిపి రేణుక, సఖి ఐసిపిఎస్ సిబ్బంది రంజిత్, చైల్డ్ లైన్ సిబ్బంది శేఖర్ పాల్గొన్నారు.

## జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి జూనియర్ ఫ్రీడమ్ కప్ క్రీడా పోటీలను ప్రారంభించిన అదనపు కలెక్టర్

**జగిత్యాల ఆగస్ట్ 19 (ప్రజామంటలు):** స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా



స్థాయి జూనియర్ ఫ్రీడమ్ కప్ క్రీడాపోటీలను జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత. జిల్లా విద్యాధికారి డా. జగన్మోహన్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాల వేడుకలలో భాగంగా మండల స్థాయిలో 17 సంవత్సరాలలోపు విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన 72 వివిధ క్రీడా టీమ్ లు సుమారు 1000 మంది విద్యార్థినీ విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటున్నారు. వివేకానంద మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన క్రీడా పోటీలలో పాల్గొన్న విద్యార్థులతో క్రీడా ప్రతిజ్ఞ చేయించిన అనంతరం క్రీడాపోటీలను అదనపు కలెక్టర్ బి.ఎస్. లత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ జగన్మోహన్ రెడ్డి, ఇస్కాన్ ఫౌండేషన్ నిర్వాహకులు మంచాల కృష్ణ, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, రోటరీ క్లబ్ కార్యదర్శి ఎన్. రాజు, జగిత్యాల పిఈటిలు తదితరులు పాల్గొన్నారు.



స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా షెడ్యూలు కులాల ఆనంద నిలయం బాలికల వసతి గృహం లో పండ్లు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్. స్థానిక కౌన్సిలర్ చుక్క నవీన్, కమిషనర్ స్వరూప రాణి, డిఈ రాజేశ్వర్, కౌన్సిలర్ లు, నాయకులు, వసతి గృహం హెచ్డబ్ల్యూఓ శబానా తదితరులు పాల్గొన్నారు.



జనగామ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నమిలే ఎల్లయ్య జ్ఞాపకార్థం కుమారులు నమలే శంకర్, సుమన్ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక రైల్వే స్టేషన్ వద్ద నిలువ నీడలేని నిరాశ్రయులకు అనాథలకు, అభాగ్యులకు ఒక పూట ఆకలి తీర్చారు. పాల్గొన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణి, ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు, జనగామ టిఆర్ఎస్ యువజన నాయకులు బోట్ల సాయి, పండుగ నరేష్, గౌరీ.



ఆర్మూర్ లో కిడ్నాపైన ఆరు నెలల చిన్నారి ని జగిత్యాలలో కిడ్నాపర్ ను పట్టుకుని పాపను సఖి కేంద్రానికి తరలించిన పోలీసులు. అర్ధరాత్రి కొత్త బస్టాండ్ వద్ద అనుమానాస్పదంగా కనిపించటంతో అదుపులోకి తీసుకున్న పట్టణ పోలీసులు. కిడ్నాపర్ నిర్మల్ జిల్లా మాదాపూర్‌కు చెందిన పోశెట్టి గా గుర్తింపు

## దళిత విద్యార్థిని కొట్టి చంపిన టీచర్‌ను ఉరి తీయాలి

**సికింద్రాబాద్ ఆగస్ట్ 19 (ప్రజామంటలు):** రాజస్థాన్ రాష్ట్రంలో



ఇంద్రకుమార్ అనే 3వ తరగతి విద్యార్థిని కుండలో నీళ్ళు తాగినందుకు కొట్టి చంపిన టీచర్ ను బహిరంగంగా ఉరి తీయాలని తెలంగాణ షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సొసైటీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శుక్రవారం బన్సీలాల్ పేట డివిజన్ జబ్బర్ కాంప్లెక్స్ వద్ద ఉన్న మహనీయుల విగ్రహాల వద్ద కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. నిందితుడిని కఠినంగా శిక్షిస్తే, భవిష్యత్ లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కావని వారు అన్నారు. బాధిత కుటుంబానికి రూ కోటి నష్టపరిహారం, ఫ్యామిలీ మెంబర్ లల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 3 ఎకరాల భూమి ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్.సీ.ఆర్.పీ.ఎస్ రాష్ట్ర అద్యక్షుడు డి.సుదర్శన్ బాబు, నాయకులు దుమ్ము శంకర్, గుంటి విజయ్ బాబు, కుర్మ మహేందర్, కరుణాకర్, బండి శ్రీను, అశోక్, గోవర్ధన్, శివశంకర్, వెంకటస్వామి, మురళి, మిద్దెలింగం, ప్రవీన్, కుమార్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల జిల్లా టాస్కోర్స్ కమిటీ ఆదేశాల మేరకు కరీంనగర్ ప్రధాన రహదారిపై రవాణా శాఖ, ఆర్టీసి అధికారులచే వాహనాల తనిఖీలలో అధిక లోడ్, సరైన వాహన పత్రాలు లేని వాటి పై కేసులు నమోదు చేసి 31 వాహనాలు సీజ్ చేసి కొడిమ్యాల పోలీస్ స్టేషన్, జగిత్యాల ఆర్టీసీ డిపో కి తరలించిన అధికారులు. ఈ తనిఖీల్లో ఆర్టీఏ ఎంవీఐ లు వంశీధర్, వెంకటరమణ, ఆర్టీసి డీఎం నర్సప్ప, ఆర్టీఏ, ఆర్టీసి సిబ్బంది పాల్గొన్నారు.



సికింద్రాబాద్ బన్సీలాల్ పేట డివిజన్ లోని ఐడీహెచ్ కాలనీ గాంధీ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్య సిబ్బంది శుక్రవారం పద్మారావునగర్ లోని శివానంద ఆశ్రమంలో కోవిడ్ వ్యాక్సినేషన్ క్యాంపును నిర్వహించారు. పాల్గొన్న ఆశ్రమం ప్రెసిడెంట్ సుధీర్ కుమార్, సేవా సభ్యులు సత్యనారాయణమూర్తి, జనార్ధన్, మరీచ తదితరులు



సికింద్రాబాద్ లోని కోకాపేటలో శుక్రవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు చిన్నారులు హుషారుగా జరుపుకున్నారు. అద్విక్ రెడ్డి గోపాలుడు, అవ్యుక్తా రెడ్డి గోపిక వేషాదారణాలతో అలరించారు. చిన్నారులు బేబి యానా, అశ్విత, పూజా, గ్రీష్మలు కలసి సమిష్టిగా కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్నారు.



కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా కృష్ణుడు వేషధారణలో మితన్ష్ రెడ్డి



మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జగిత్యాల ఆధ్వర్యంలో 75వ స్వాతంత్ర భారత వజ్రోత్సవాల వేడుకలలో భాగంగా వాల్మీకి ఆవాసం సేవాభారతి ఆవాస విద్యార్థులకు కొత్త బట్టలు, పండ్లు, స్వీట్స్ జగిత్యాల జిల్లా డిడబ్ల్యూఓ డాక్టర్ బోనగిరి నరేష్ చేతులమీదుగా విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆవాస అధ్యక్షులు జిడిగే పురుషోత్తం, సి డబ్ల్యూ సి ఆఫీసర్ సురేష్, ఆవాస ప్రముఖ్ సుద్దాల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామములో నివేదిత వృద్ధాశ్రమంలో స్వతంత్ర భారత వజ్రోత్సవాల వేడుకలలో పాల్గొని వారికి పండ్లు దుస్తులు పంపిణీ చేసిన ఎంపీపీ సంధ్యా రాణి, జడ్పీటీసీ జాదవ్ అశ్విని.



భారత స్వతంత్ర వజ్రోత్సవాలను పురస్కరించుకొని జడ్ పి చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, జిల్లా సంక్షేమధికారి జయంతి, చింతకింది రమేష్ జనగామలోని రాజేశ్వరి సేవా సదన్ అనాధ వృద్ధాశ్రమాన్ని సందర్శించి, వృద్దులతో కొంత సేపు పాటలు పాడించి, స్వీట్లు, పళ్ళు పంచి వృద్దులకు స్వంత ఖర్చులతో భోజనాలు సమాకూర్చి స్వయంగా వడ్డించారు.



రఘునాథపల్లి మండలం లక్ష్మీ తండా మాదారం రామచంద్రపురం గ్రామాల్లో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ యాత్ర



రాయికల్ పట్టణం కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లోకృష్ణాష్టమి వేడుకలు. బాలకృష్ణుని వేషధారణతో విద్యార్థిని విద్యార్థులు, గోపికల వేషధారణతో విద్యార్థినిలు పోటీ పడుతూ పాల్గొని ఉట్టి కొట్టడం జరిగినది



హుజూరాబాద్ పట్టణం లోని విజ్ఞాన్ నెక్స్ జెన్ పాఠశాలలో జరిగిన కృష్ణాష్టమి వేడుకలు, గోపిక, కృష్ణుని వేషధారణలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు



తరిగొప్పుల లో కన్నుల పండుగ లా జరిగిన కృష్ణాష్టమి వేడుకలు. పాల్గొన్న నాగబండి రాజు, గాలి నాగరాజు, పుప్పాల గట్టుమల్లు, ఏదునూరి మల్లయ్య, నాగబండి శంకర్, రాజేందర్

# నేటి తరానికి ఆదర్శం కొర్వి కృష్ణస్వామి

- ఘనంగా కొర్వి జయంతి వేడుకలు
- హాజరైన ఈటల రాజేందర్

**సికింద్రాబాద్ ఆగస్ట్ 19 (ప్రజామంటలు):** హైదరాబాద్ తొలి మేయర్, సంఘ సంస్కర్త కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ 129 వ జయంతి వేడుకలు శుక్రవారం బోయిగూడలోని రాష్ట్ర ముదిరాజ్ భవన్ లో ఘనంగా జరిగాయి. కృష్ణస్వామి చేసిన సేవలు, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి, ఐక్యత కోసం కుల సంఘాలను ఏర్పాటు చేసిన ఆయన కృషిని పలువురు వక్తలు కొనియాడారు. అలాగే అఖిల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ 68వ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా బ్లడ్ డొనేషన్ క్యాంప్, పేదలకు వస్త్రాలు, విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోటుబుక్కులు పంపిణీ చేశారు. వేలాది మందికి అన్నదానం నిర్వహించారు. హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ హాజరై కాసాని జ్ఞానేశ్వర్ కు శుభాకాంక్షలు తెలిపారు. ముదిరాజ్లు ఐక్యతతో ఉండాలని, పోరాటంతోనే హక్కులను సాధించుకోగలుగుతామన్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి వచ్చిన వేలాది మంది ముదిరాజ్ సంఘాల ప్రతినిధులతో బోయిగూడ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ నాయకులు అందె బాబన్న, వీకే.మహేశ్, సిహెచ్.వెంకటేశ్, దొడ్ల సదానందం, తలారి శ్రీకాంత్,



రావుల జగదీశ్వర్ ప్రసాద్, కాసాని వీరేశ్, ఎం.ప్రకాశ్, సురేందర్, నీలంశ్రీనివాస్, శారద, బిత్తిరి సత్తి, పొట్లకాయల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరల్డ్ ఫోటోగ్రఫీ డే

**హుజురాబాద్ ఆగస్ట్ 19 (ప్రజామంటలు):** హుజురాబాద్ మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వరల్డ్ ఫోటోగ్రఫీ డే జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమాన్ని హుజురాబాద్ పట్టణంలోని స్థానిక టిఆర్ఎస్ పార్టీ ఆఫీసులో ఘనంగా నిర్వహించినారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ హుజురాబాద్ మండలం ఫోటోగ్రఫీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, కౌన్సిలర్ మారపల్లి సుశీల హాజరయ్యారు. ముందుగా కెమెరా సృష్టికర్త అయిన లూయిస్ డాగ్రే చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఫోటోగ్రాఫర్ల సమక్షంలో కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ అనంతరం మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ల కు ఉన్న చిన్న చిన్న సమస్యలను తీరుస్తానని నన్ను గౌరవ అధ్యక్షుడిగా నియమించుకున్నందుకు పేరుపేరునా అందరికీ ధన్యవాదాలు తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాచర్ల రాజు గౌడ్ ఉపాధ్యక్షులు వోడవల్లి రాజు బింగి మురళీమోహన్, ప్రధాన



కార్యదర్శి ఎం డి యాకూబ్ అలీ, కోశాధికారి శ్రీశైలం, గౌరవ సలహాదారులు అయిత రాజేందర్, పడాల రమేష్, రామకృష్ణ తో పాటు కమిటీ సభ్యులు మరియు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉద్యమాల గడ్డలో బీజేపీ ఆట సాగవు

### మాజీ డిప్యూటీ సీఎం డాక్టర్ తాటికొండ రాజయ్య

**రఘునాథపల్లి ఆగస్ట్ 19 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలు దేశానికి



ఆదర్శవంతమని.. ఉద్యమాల గడ్డలో బీజేపీ నేతలు అట సాగవని మాజీ డిప్యూటీ సీఎం స్టేషన్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. శుక్రవారం రఘునాథపల్లి మండలం నిడిగొండలోని ప్రైవేట్ పాఠశాల లో 2కే రాన్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కేసీఆర్ దేశంలో ఎక్కలేని విధంగా బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని ఆయన అన్నారు పోరాటాల జనగామ గడ్డాపే బిజెపి ఆటసాగవాని ఆయన హెచ్చరించారు. బిజెపి రాష్ట్ర నేత బండి సంజయ్ ఈ ప్రాంతంలో పాకవేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, ఆ ప్రయత్నాలు సాగమని ఆయన అన్నారు. మును గోడుఉప టిఆర్ఎస్ విజయం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ మండల సమన్వయకర్త మట్లపల్లి సునీత రాజు, నియోజకవర్గ సోషల్ ఇన్చార్జి రమ్య, బాబురావు, టిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు నాయకులు పాఠశాల ప్రిన్సిపాల్ ఇంద్రసేనారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాం సాగర్ ఉన్నత పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**కొడిమ్యాల ఆగస్ట్ 19 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండలంలోని రాం సాగర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం శ్రీ కృష్ణాష్టమిని



పురస్కరించుకొని పాఠశాలలో ఉత్సవాలను జరుపుకోవడం జరిగింది. ఈ ఉత్సవాలలో భాగంగా పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు శ్రీకృష్ణుడు మరియు గోపిక ల వేషధారణలో నృత్యాలు చేయడం జరిగింది. అనంతరం విద్యార్థులు ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థిని విద్యార్థులు చాలా ఆనందంగా ఉత్సవాన్ని జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు టి. పరిమళ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఏ. మోహన్, జి. అనిత, వి. నాగరాజు, బొమ్మ సురేష్, టి. మహేందర్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సంద్రాల పల్లిలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**కొడిమ్యాల ఆగస్ట్ 19 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని సంద్రాలపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయులు ఏనుగు ఆదిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా శ్రీకృష్ణ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్



గంగుల పద్మ, మల్లేష్ యాదవ్ ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు కృష్ణుడు, గోపిక వేసాధారణతో ఉట్టిని ఆనందోచాల మధ్య కొట్టినారు. గ్రామస్తులు ఆసక్తితో తిలకించారు. అనంతరం విద్యార్థులు నాట్యం చేశారు. శ్రీకృష్ణుని పాటలతో వేషధారణతో గ్రామంలో సంబరాలు అలుము కున్నాయి. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ గంగుల మల్లేష్ యాదవ్, ప్రధానోపాధ్యాయులు ఏనుగు ఆదిరెడ్డి, కార్యదర్శి కుమార్ , కేజీబీవీ ప్రత్యేక అధికారి మంద లింగవ్వ నాయకులు వెంకాసుల మల్లయ్య, గుండు రాజ్ కుమార్, యువకులు ఓడ్నాల సాయి ,ఐలాపురం సాయికృష్ణ, బొడిగె తిరుమల్, వెంకాసుల అభిలాష్, ఆరే కిషన్, శ్రీకాంత్, గ్రామస్తులు జలంధర్, శ్రీనివాస్ విద్యార్థులు ,ప్రజలు పాల్గొన్నారు.

## మునుగోడు కేసీఆర్ సభకు సమాయత్తం

**సికింద్రాబాద్ ఆగస్ట్ 19 (ప్రజామంటలు):** నల్లగొండ జిల్లా మునుగోడు లో సీఎం కేసీఆర్ సభకు శనివారం తరలి వెళ్లడానికి గాను చేయాల్సిన ఏర్పాట్ల గురించి బన్సీలాల్ పేట డివిజన్ తెరాస ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం శుక్రవారం మల్టీపర్పస్ పంక్షన్ హాల్ లో జరిగింది. కార్పొరేటర్ కుర్మ హేమలత లక్ష్మీపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో డివిజన్ నుంచి మునుగోడు భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్ళడానికి నిర్ణయించారు. సమావేశంలో తెరాస నాయకులు కుర్మ సాయి నిఖిల్, అబ్బాస్, కుషాల్, ప్రేమ్ కుమార్, జావీద్, సాయిబాబా, చిన్న, అన్వర్, రుక్ముద్దీన్, జ్ఞానేశ్వర్, మురళి కృష్ణ, వినయ్, మహేశ్ పాల్గొన్నారు.

## విజ్ డమ్, శ్రీ విద్యా భారతి విద్యాసంస్థలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**కొడిమ్యాల ఆగస్టు 19 (ప్రజామంటలు)** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని విజ్ డమ్ శ్రీ విద్యా భారతి విద్యాసంస్థలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడు, గోపిక వేషధారణలో చిన్నారులు ఉట్టి కొట్టే వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం దీకొండ అశోక్, ఇక్బాల్ ఖాన్, వార్డు సభ్యులు దీకొండ చంద్రశేఖర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే నేషనల్ మీట్‌లో చిలువేరు అపర్ణ కు 2వ స్థానం

**జనగామ ఆగస్ట్ 19 (ప్రజామంటలు):** జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన నేషనల్ మీట్ లో జనగామకు చెందిన కరాటే మాస్టర్ కొయ్యడ రవి స్టూడెంట్ చిలువేరు అపర్ణ 2వ స్థానం సాధించారు. ప్రస్తుతం మహాత్మా గాంధీ జ్యోతిరావుపూలే బచ్చన్నపేటలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న చిలువేరు అపర్ణ చదువుతో పాటుగా తనకున్న మక్కువతో గత 4 సంవత్సరాలుగా కరాటే మాస్టర్ కొయ్యడ రవి దగ్గర కరాటే నేర్చుకుంటున్నారు. సూరత్‌లో నేషనల్ మీట్ లో 175 మంది పాల్గొనగా తెలంగాణ తరఫున అపర్ణ 2వ స్థానం సాధించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఛీఫ్ నేషనల్ మాస్టార్ చియాన్ రాపోలు సుదర్శన్, కోచ్ కొయ్యడ రవిని అభినందించారు. ఈ సమ్మిట్ లో తెలంగాణ నుండి మాస్టర్స్ చియాన్ రాపోలు సుదర్శన్ మాస్టర్ , మాస్టర్ నాగరాజు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి బాలికల కబడ్డీ పోటీలు

**హుస్నాబాద్ ఆగస్టు 19 (ప్రజామంటలు):** సిద్దిపేటలోని కేంద్రీయ విద్యాలయంలో శుక్రవారం జరిగిన బాలికల కబడ్డీ ఆటల పోటీలలో హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు ప్రథమ బహుమతిని గెలుచుకున్నారు. జిల్లా స్థాయిలో 33 మండలాల బాలికల జట్లు కబడ్డీ పోటీలలో పాల్గొనగా అక్కన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు ప్రథమ బహుమతి గెలుచుకోవడం పట్ల జడ్పీటిసి భూక్య మంగ ఎంపీపీ లక్ష్మి ఎంఈఓ నరసింహారెడ్డి ఎంపీటీసీ సాంబరాజు సర్పంచ్ సంజీవరెడ్డి హెచ్ఎం గంగాధర్ పీఈటీలు వెంకట నరసయ్య, శ్రీరామ్ బాలికలను అభినందించారు.

## విద్యార్థికి అథ్లెటిక్స్‌లో బంగారు పతకం

**రాయికల్ ఆగస్ట్ 19 (ప్రజామంటలు):** స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా జగిత్యాల జిల్లా స్థాయిలో శుక్రవారం నిర్వహించిన ఫ్రీడమ్ కప్ పోటీలో రాయికల్ మండలం తాట్లవాయి ప్రభుత్వ పాఠశాలకు చెందిన బాణావత్ యాదగిరి అండర్-17 విభాగంలో 200 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానంనిలిచి బంగారు పతకం సాధించినట్లు మండల విద్యాధికారి మూలస్థం గంగాధర్, ప్రధానోపాధ్యాయులు చెన్న కరుణాకర్ తెలిపారు. రాయికల్ మండలం తరపున తాట్లవాయి ప్రభుత్వ పాఠశాలకు చెందిన క్రీడాకారుడు జిల్లా స్థాయిలో రాయికల్ మండలానికి అథ్లెటిక్స్ 200మీటర్ల పరుగు పందెం విభాగంలో బంగారు పతకం సాధించిన జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా పథకం అందుకున్న క్రీడాకారుడు బాణావత్ యాదగిరిని ఎంపీపీ లౌవుడియా సంధ్యారాణి, జడ్పీటీసీ జాదవ్ అశ్విని, ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్, సర్పంచ్ రాగి సాగరిక శ్రీనివాస్, మారం పెల్లి స్నేహలత హరీష్ లు అభినందించారు.

## కన్నుల పండువగా కృష్ణాష్టమి వేడుకలు

**సికింద్రాబాద్ ఆగస్ట్ 19 (ప్రజామంటలు):** శ్రీకృష్ణాష్టమి వేడుకలు బన్సీలాల్ పేట డివిజన్ లో శుక్రవారం ఘనంగా జరిగాయి. పలు




పాఠశాలల్లో చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషాదారణాలతో అందరిని అలరించారు. మేకలమండి ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులు గోకులాష్టమి వేడుకల్లో హుషారుగా పాల్గొన్నారు. బోయిగూడ, ఐడీహెచ్ కాలనీ, పద్మారావునగర్ పలు ప్రాంతాల్లో యువకులు ఉట్లు కొట్టి వేడుకలను ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా గాంధీ నగర్ పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## షెల్టర్ హెూమ్‌లో పండ్ల పంపిణీ

**సికింద్రాబాద్ ఆగస్ట్ 19 (ప్రజామంటలు):** 75 ఏండ్ల స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం పద్మారావునగర్ కు చెందిన స్పై



ఫౌండేషన్ ఆర్గనైజర్స్ స్థానిక జీ.హెచ్.ఎమ్.సీ షెల్టర్ హెూమ్ లో నిరాశ్రయులు, స్ట్రీట్ చిల్డ్రన్స్ కు ఐదు రకాల పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీపీఓ.ఎస్. బీ నీరజ, సీఓఎం. దయాకర్, యాదయ్య, స్పై ప్రెసిడెంట్ డా. వై. సంజీవ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని, వాలంటర్లు పాల్గొన్నారు.



హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన డా. బుచ్చిబాబు కుమారుని రిసెప్షన్ లో నూతన వధూవరులను డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ ఆశీర్వదించారు. పాల్గొన్న హుజురాబాద్ తాసిల్దార్ కోమల్ రెడ్డి, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ టంగుటూరు రాజు కుమార్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల అశోక్, కన్నబోయిన మహేందర్



స్వతంత్ర భారత వజ్రో త్సవాల సందర్భంగా జగిత్యాల పట్టణ బాల సదన్ లో పిల్లలకు పండ్లను,స్వీట్ లను పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ దావా వసంత సురేష్. పాల్గొన్న జిల్లా సంక్షేమ శాఖ అధికారి డా నరేష్, ఎఫ్సిఎస్ డైరెక్టర్ ఆరుముళ్ళ పవన్

## కాలేజ్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్‌గా గట్టు వెంకటేశ్వర్లు

**జనగామ ఆగస్ట్ 19 (ప్రజామంటలు):** ఆర్యవైశ్య ముద్దుబిడ్డ జనగామ



వాస్తవ్యులు గట్టు వెంకటేశ్వర్లుకి జనగామ శాసనసభ్యులు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అనుసంధానముతో జనగామ గవర్నమెంట్ బాల బాలికల జూనియర్ కాలేజ్, కాలేజ్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా సన్మానం. పాల్గొన్న జనగామ వైశ్య హాస్టల్ కమిటీ అధ్యక్షుడు పజ్యూరీ లక్ష్మీ నరసయ్య, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జనగామ జిల్లా అధ్యక్షులు బిజాల నవీన్ కుమార్ గుప్తా, ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా అధ్యక్షులు మహంకాళి హరిచంద్రగుప్త, ఆవోపా జనగామ జిల్లా అధ్యక్షులు గంగిశెట్టి ప్రమోద్ కుమార్, వాస్తవిక గెలాక్సీ క్లబ్ అధ్యక్షులు గాంధె వేణు, ఐవిఏఫ్ జిల్లా నాయకులు గట్టు శ్రీనివాస్ తదితరులు.



శ్రీ కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా కృష్ణుడు, గోపిక వేషధారణలలో చిన్నారులు శాన్వీ, చిన్ను

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com